ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 08 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 36 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , వైశాఖ మాసము , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నేటినుంచి మృగశిర కార్తె


### చేపమందు పంపిణీకి ఏర్పాట్లు




హైదరాబాద్,జూన్7:హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మృగశిర కార్తెను పురస్కరించుకుని శని,ఆదివారాల్లో రెండ్రోజుల పాటుచేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను అధికారులు తగిన ఏర్పాట్లు చేసారు. మత్స్యశాఖ అవసరమైన చేప పిల్లలను సమకూరుస్తుండగా, దూర ప్రాంతం నుంచి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు మిగతా 2లో..

## కీలక వడ్డీరెట్లు యధాతథం

### ఆర్‌బిఐ పరపతి విధానం ప్రకటించిన శక్తికాంత్ దాస్



ముంబై,జూన్7: కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యధాతథంగా ఉంచింది . వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. రెపోరేటు 6.5 శాతంగానే కొనసాగనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మిగతా 2లో..

# అనుమతించండి

## రాష్ట్రపతి ముర్ముతో మోడీ భేటీ

## ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని వినతి

- ఎన్‌డిఎ నేతగా ఎన్నికైనట్లుగా పత్రం అందచేత
- ఆదివారం నాటి ప్రమాణానికి రాష్ట్రపతి ఆమోదం
- ముచ్చటగా మూడోసారి ప్రమాణానికి మోడీ సిద్ధం
- మంత్రివర్గ కూర్పుపై పార్టీ సీనియర్లతో మోడీ కసరత్తు
- కార్యక్రమానికి హాజరుకానున్న విదేశీ ప్రతినిధులు



న్యూఢిల్లీ,జూన్7: ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఎన్‌డిఎ భేటీ తరవాత శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోడీ కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తనను లోక్‌సభ పక్షనేతగా ఎన్డీయే మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ వెంట ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఉన్నారు. తమ కూటమికి మద్దతు మిగతా 2లో..

## ఎన్‌డీఎ అంటేనే సుపరిపాలన

- భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి ఇది
- ఇది విజయవంతమైన భాగస్వామ్యం
- పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం
- ఎన్‌డిఎ భేటీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన
- మంత్రి పదవుల పేరుతో బురిడీ కొట్టిస్తారు
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీ హెచ్చరిక
- ఎన్‌డిఎ పక్షనేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక
- రాజ్‌నాథ్ ప్రతిపాదనకు అమిత్ షా మద్దతు
- మద్దతు తెలిపిన ఎన్‌డిఎ నేతలు బాబు, నితీశ్ తదితరులు
- మోడీ విజనరీ నేత అంటూ చంద్రబాబు పొగడ్తలు
- దేశానికి సరైన సమయంలో దొరికి సరైన నేత అంటూ కితాబు

న్యూఢిల్లీ,జూన్7: ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నికయ్యాడు.పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్లమెంటరీ పక్ష సమావేశంలో ఎన్డీయే కూటమి ఈ మేరకు మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్డీయే పక్ష నేతగా మోడీ పేరును రాజనాథ్ సింగ్ ప్రతిపాదించగా అమిత్ షా, గడ్కరీ, కుమారస్వామి, చంద్రబాబు,నితీశ్ కుమార్ తదితర ఎన్డీఎ నేతలు బలపరిచారు. ఈ సమావేశానికి మిగతా 2లో..



# భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది

## యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్ పునరుద్ధరణ పనులు

- ప్రతిపనికి నిర్దిష్ట సమయం నిర్దేశించుకోవాలి
- డ్యామ్ సెప్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారెజ్ పునరుద్ధరణ
- బ్యారేజ్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు
- నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం
- అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన
- 94 వేల కోట్లతో కట్టినా పనికిరాకుండా పోయిందన్న ఉత్తమ్

కరీంనగర్,జూన్7: కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన మిగతా 12లో..

## సీడబ్ల్యూసీ భేటీ కోసం ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్

### రాష్ట్ర వ్యవహారాలపై కాంగ్రెస్ పెద్దలతో సమాలోచన



హైదరాబాద్,జూన్7: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లారు. శనివారం దిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ హాజరు కానున్నారు.



## ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా రాష్ట్రం

- రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి
- ప్రపంచ వరి సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్,జూన్7: ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు మిగతా 2లో..




## ప్రజావాణి పునఃప్రారంభం

- ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం
- ప్రజాభవన్‌లో కార్యక్రమం పునఃప్రారంభంలో చిన్నారెడ్డి

హైదరాబాద్,జూన్7: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం పునః ప్రారంభమైంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ వల్ల తాత్కాలికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే గురువారంతో ఎలక్షన్ కోడ్ ముగియడంతో నేటి నుంచి ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ప్రజావాణి మిగతా 12లో..

## ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,జూన్7:ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ నెల 8 నుంచి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల పక్రియ ప్రారంభం కానుంది. పదవీ విరమణకు 3 ఏండ్ల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు, మల్టీ జోన్ 2లో రేపట్నుంచి ఈ నెల 30 వరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నారు. కోర్టు కేసులతో గతంలో ఎక్కడ పక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచి బదిలీల పక్రియ ప్రారంభం కానుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయుల పదోన్నతుల పక్రియ జరగనుంది.





## ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష

- ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి
- ఎల్‌ఆర్‌ఎస్ క్లీయర్ చేయాలని నిర్ణయం
- వివిధ శాఖాధికారులతో భట్టి సమీక్ష

హైదరాబాద్,జూన్7: ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత మిగతా 2లో..



## మత్స్యసిరి...

- -నేడు మృగశిర కార్తె -చేపలకు భలే గిరాకీ
- -ఇప్పటికే పట్టిన చేపలతో కళకళలాడుతున్న చేపల మార్కెట్లు

నిడమనూరు,జూన్ 07 (ప్రజాజ్యోతి): మృగశిర కార్తెను పురస్కరించుకుని మత్స్యకారులు చేపల వేటలో మునిగిపోయారు. బుధవారం నిడమనూరు మండలంలోని పలు చెరువులో చేపలను పట్టి విక్రయించారు. వలలకు 02 నుంచి 04 కేజీల చేపలు చిక్కడంతో మత్స్యకారులు సంతోషం హర్షం వ్యక్తం చేస్తున్నారు.చేపలకు మంచి ధర పలికింది .ఎండలు పోయి, చల్లటి వాతావరణం ఏర్పడే మృగశిర కార్తె శనివారం ప్రవేశించనున్నది. కృతిక, రోహిణి కార్తెల్లో ఎండలు దంచికొట్టడంతో ప్రజలు ఇబ్బందులు పడగా మృగశిర ప్రవేశంతో ఎండలు తగ్గి వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఒక్కో కార్తె ప్రకృతిలో పలు రకాల మార్పులను తీసుకువస్తుండగా ఈ క్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించిన రోజునుంచి నైరుతి రుతుపవనాలు వచ్చేస్తాయి. దీంతో మృగశిర కార్తెలో చల్లటి వాతావరణం ప్రారంభమవుతంది. ఈ నెల జూన్ 8వతేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ కార్తె జూన్ 20 వరకు ఉంటుంది.జూన్ 21న ఏరువాక పౌర్ణిమ, 23న ఆరుద్ర కార్తెలో తొలకరి జల్లులు కురుస్తుండడంతో వ్యవసాయ పనులు జోరందుకుంటాయి.

**-చేపలు తినాల్సిందే..**

చేపలు తినడానికి ఉన్నవాళ్లు లేనివాళ్లు అనే తేడా ఉండదు.. మృగశిర కార్తె ప్రవేశించిన రోజే చేపలు తినాలనే నానుడి ఉంది. ప్రతి ఒక్కరూ చేపల కూర తినేందుకు ఆరాట పడుతుంటారు. కొందరు బెల్లంలో ఇంగువ కలుపుకుని తినడం అనాధిగా వస్తున్నది. మృగ శిర కార్తె రావడంతో శరీరంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చల్లటి వాతావరణం ఏర్పడుతుంది. దీంతో రోగనిరోధక మిగతా 12లో..

## వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 7: జన్నారం మండలంలోని చింతగూడ, మహమ్మదాబాద్ గ్రామాల మధ్యలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న అడవిలో ఊర కుక్కల దాడిలో ఒక చుక్కల



దుప్పి మృతి చెందిందని స్థానిక ప్రజలు తెలిపారు. రెండు మూడు రోజుల క్రితం చుక్కల దుప్పిపై ఊర కుక్కలు దాడి చేసి చంపివేసి ఉంటాయని వారు అన్నారు. అడవిలో ఉంటున్న జింకలపై ఊర కుక్కలు దాడి చేసి చంపి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఫీజులను నియంత్రించాలి

### తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకుల డిమాండ్

నిర్మల్ జూన్ 7 ( ప్రజా జ్యోతి )
శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా విద్యాధికారి నీ కలిసి వినతి పత్రం అందజేయడం



జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులను నియంత్రించాలని అదేవిధంగా ప్రభుత్వ జీవోలను పట్టించుకోకుండా పుస్తకాలు మరియు యూనిఫామ్ లను ప్రైవేట్ పాఠశాలలో అధిక ధరలకు అమ్ముతున్నారని వాటిని అమ్మకుండా చర్యలు తీసుకోవాలని లేనియెడల విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జిల్లా విద్యాధికారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు దామ భూమేష్, బొడ్డు నరేష్, పట్టణ అధ్యక్షులు కత్తి నవీన్, ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య, మామడ మండల అధ్యక్షుడు రత్నాయ్య తదితరులు పాల్గొన్నారు.

## జులై 7న వరంగల్ లో జరిగే ఎమ్మార్పీఎస్ 30 వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి.

### కోలాగాని రాజు ఎమ్మార్పీఎస్ నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్.

నిర్మల్ జూన్ 7 ( ప్రజా జ్యోతి )
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోఎస్ భవనంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జిల్లా సమావేశం



నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కొలగని రాజు మాదిగ మాట్లాడుతూ జూలై 7 నాడు ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్లో జరిగే మాదిగల కొవ్వొత్తును విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు
ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకత్వం గ్రామ గ్రామాన తిరిగి నూతన కమిటీలు నిర్మాణం చేసి జెండా గద్దెల నిర్మాణం చేసి మాదిగలను ఏకం చేసి మాదిగల కొవ్వొత్తుకు సన్నదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహిళా అధ్యక్షురాలు రామగిరి గంగమ్మ , మాదిగ బేడ బుడగ జంగం అధ్యక్షుడు గంధం గంగాధర్ , సోన్ మండల్ అధ్యక్షుడు తొండకూరి సాయన్న మాదిగ, సారంగాపూర్ మండల్ అధ్యక్షుడు పెద్దింటి శ్రీనివాస్ మాదిగ , దిలార్పూర్ మండల్ అధ్యక్షుడు సిరిమల్ బాబు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజుకు ఘన సన్మానం

### 25సంవత్సరాల కృషి, పట్టుదల అమోఘం: జగదేవపూర్ భక్త బృందం

రాయపోల్ జూన్ 7 (ప్రజా జ్యోతి):
గత 25సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోగమని జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ వారు శుక్రవారం నాడు షాలువ కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకోవడం అందరికీ రాదన్నారు. మా జగదేవపూర్ గ్రామస్తులచె భద్రాచల సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందజేసి, కళ్యాణం అనంతరం మళ్ళీ ముత్యాల తలంబ్రాలు మాకు అందించడం అందరికీ సాధ్యం అయ్యేపని కాదన్నారు. అలాంటి రామభక్తి సేవ చేసుకోవడం రామకోటి రామరాజుకె చెందిందన్నారు. అందుకే భద్రాచలం దేవస్థానం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నాడు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం, మరిపడిగే రాము, అయిత కేశవులు, బుద్ధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొదలైన ఏరువాక

### వివిధ గ్రామాలలో మొదలైన సాగు పనులు

బోథ్.జూన్.7. (ప్రజా జ్యోతి)
రబీ పంట ముగిసిన తర్వాత రైతులు తమ భూములను చదును చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. పూర్తిస్థాయిలో ఖరీఫ్ కు భూములను సిద్ధంగా చేసుకొని విత్తనాలను విత్తుకుంటున్నరు. రోహిణి కార్తె



ముగిసి మృగశిర కార్తె ప్రారంభం తో తొలకరి చినుకులు కురవడంతోజోరుగా తమ పంట భూములలోని పనిలో సాగిపోతున్నారు. భారతదేశ వ్యవసాయానికి రైతు వెన్నుముక్క. ఒక నాగరికత అభివృద్ధికి ముందుకు సాగాలన్న రైతు ముఖ్య భూమిక.
నాగలి లేనిది పని జరగదు రైతు లేనిది పూట గడవదు ప్రపంచానికి వ్యవసాయాన్ని వరి పత్తిని మొట్టమొదటి సారిగా తెలియజేసింది మన సింధు నాగరికత. దేశంలో దాదాపుగా 70 శాతం గ్రామాలలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు అటువంటి సమయంలో ఖరీఫ్ మొదలైందంటే వర్షాకాల ప్రారంభంలో అన్నదాతలకండ్లల్లో ఎప్పుడూ ఆనందమే. బోథ్ మండలంలోని వివిధ గ్రామాలలోని రైతులందరూ కూడాఖరీఫ్ పనులలో కొనసాగుతున్నారు.వర్షాకాల ప్రారంభం ముందే తొందరగ తమ భూములలోపత్తితో పాటు వివిధ రకాలైనవిత్తనాల పంటలను విత్తుకుంటూ సాగిపోతున్నారు. ఎందుకంటే వర్షాలు తొందరగా రావటం అందరూ ఎవరికి వారు తమ తమ వ్యవసాయ సాగులో ఉన్నారు. కాబట్టి కూలీల కొరత ఎద్దులు నాగలి దొరకకపోవచ్చు అనే ఉద్దేశంతో తొందరగానే తమ పనులను ముగించుకుంటున్నారు. ఎంత ఆధునికత యంత్రాలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎన్ని ఉన్నప్పటికీ. ఎద్దు నాగలి లేకుండా ఏ వ్యవసాయం ముందుకు సాగదు కాబట్టి. ఇదే క్రమంలో మండల వ్యాప్తంగా అన్నదాతలువివిధ రకాలైనటువంటి పంటల విత్తనాలను మరి ఎరువులను కూడా సిద్ధంగా ఉంచుకున్నారు. గత సంవత్సరం వర్షాలు సరైన సమయంలో కురువకసరిగా పంటల దిగుబడి లేకపోవడం వల్ల చాలా నష్టపోయారు. ఈ సారీరుతుపవనాల రాక తొందరగానే రావటంతోవర్షాలు సమృద్ధిగా కురిసి తమ పంటలు దిగుబడి అంతకంతకు పెరిగి పాడి పంటలతో పచ్చదనంతో కలకలాడాలని ఎంతగానో కోరుకుంటున్నారు. ప్రజా జ్యోతి మండల వ్యవసాయ అధికారిని ఫోన్లో సంప్రదించగా వ్యవసాయపరంగా రైతులకు అన్ని రకాలైనటువంటి గింజలతో పాటుగా ఎరువులు కూడా అందుబాటులో ఉంచాం అని తెలిపారు.మొత్తం మండల వ్యాప్తంగా.46 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు భూమి ఉండగా అందులో పత్తి 28 వేలు, సోయాబీన్ 13 వేయిలు,కందులు 3 వేల, ఎకరాలలో సాగు చేస్తున్నారు..వీటితోపాటుగా ఎరువులు 6 వందల మెట్రిక్ టన్నుల యూరియా డి ఏ పి కాంప్లెక్స్ ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయి.

ఎలేటి భీమ్సేన్ రెడ్డి
దన్నూర్, రైతు
ఈసారి వర్షాలు తొందరగానే వచ్చాయని క్రితం సారీ కంటే ఈసారి ఎక్కువగా పత్తి సోయా దిగుబడి రావాలని కోరుకుంటున్నాం గత ఏడాది రుతుపవనాలు ఆలస్యంగా రావటంతో పంటలు పండక నష్టపోయాం.

మండల వ్యవసాయ అధికారిబోథ్
భగత్ రమేష్
మండలంలోని రైతులందరూ కూడా ఇంకా పూర్తిస్థాయిలో వర్షాలు పడిన తర్వాత విత్తనాలను విత్తుకుంటే బాగుంటుంది.విత్తనాలు ఎరువులు పూర్తిస్థాయిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంచాం. వారికి వ్యవసాయపరంగా సూచనలు సలహాలు ఇవ్వడానికి మేము ఎల్లవేళలా సిద్ధంగా అందుబాటులో అన్నదాతలకు ఉంటాము.

## గ్రూప్-1 పరీక్షకు పటిష్ట పోలీసు బందోబస్తు

### జిల్లా వ్యాప్తంగా 18 సెంటర్లలో పరీక్ష రాయ నున్న 6,729 మం ది అభ్యర్థులు

### ఉదయం 10 గంటలకు ఒక్క ని మిషం ఆలస్యమైన పరీక్ష కేం ద్రం లోనికి అనుమతి లేదు

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు: జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్


ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమి షన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్ర త పరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 18 సెంటర్లలో మొత్తం 6729 మం ది అభ్యర్థులు పరీక్ష రాయను న్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థు లకు ఎలాంటి అసౌకర్యం కలు గకుండా, పట్టణ ప్రధాన రోడ్డు లు, చౌరాస్తాలలో సూచిన బో ర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటి వి నిర్వహించ కూడదని, అన వసరంగా గుంపులు గుంపులు గా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అను మతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరా దని, షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీ సుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరీ ఫికేషన్ సిబ్బందికి సహకరించ వలసిందిగా సూచించారు.



అభ్యర్థులకు సూచనలు
పరీక్ష రోజున ఉదయం 9 గంట ల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తా రని, 10 గంటలకు పరీక్షా కేం ద్రం గెట్ మూసివేయడం జరు గుతుందని, 10 గంటల తర్వా త ఒక నిమిషం ఆలస్యంగా వ చ్చినా ఎవ్వరిని లోపలికి అను మతించడం జరగదు అని, ఎ గ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమ నిబంధనలు తప్పకుండా పా టించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తిం పు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏ దైనా ఒకటి తప్పనిసరిగా తీసు కొని రావాల్సి ఉంటుందని అ న్నారు. హాల్ టికెట్ నందు ఫో టో సరిగ్గా కనిపించక పోయి న ట్లైతే 3-కలర్ ఫోటోలు తీసు కొ ని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధి కారి సంతకం చేయించుకొని రా వలసి ఉంటుందని, అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లై తే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జా మ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎ గ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫో న్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేట ర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూష న్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నా రు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వ రిని బయటకు పంపడం జర గ ద ని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసి న తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీ లు గా ఉంటుంది అన్నారు. అ భ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీ స్, మాస్ కాపింగ్ చేసినట్లు తే లి మహాతే చట్ట రిత్య కఠిన చ ర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు.

## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

చేర్యాల ప్రజాజ్యోతి : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో ప్రభుత్వం అనేక అవకతవకలు చేస్తున్నదని చట్టం అమలు తీరును సరిచేయాలని ఉద్దేశంతో జూన్ 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం



చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున రాష్ట్ర సదస్సు కు సంబంధించిన కరపత్రాలను చేర్యాల మండల కేంద్రంలో, చుంచన కోటలో పని ప్రదేశంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి రోజు కూలి కనీసం 100 రూపాయలు కూడా రావడం లేదని సమ్మర్ అలవెన్స్ ను నిలుపు చేశారని ఏ పని ప్రదేశంలో చేసిన పనులకు రోజు కూలి ఎంత వచ్చిందని తెలిపే పే స్లిప్పులు ఇవ్వడం లేదని చేసిన పనులకు కూలి డబ్బులు నెలలు గడుస్తున్నా రావడంలేదని పలుగు, పారా, తట్ట లాంటి పనిముట్లు ఇవ్వడం లేదని పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు టెంటు, మెడికల్ కిట్టు, సరిపోను మంచినీరు, ఆయా ఈ సౌకర్యాలను చట్టం ప్రకారము కల్పించాల్సి ఉండగా కల్పించడం లేదని ఈ రకంగా వ్యవసాయ కూలీలకు చట్టంలో కల్పించవలసిన నిబంధనలను ఏమాత్రం పాటించడం లేదని నేడు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలిరేటు కొలతలతో నిమిత్తం లేకుండా రోజు కూలి600 రూపాయలు చెల్లించాలని, ప్రతి కుటుంబానికి 200పని దినాలకు పెంచాలని పలుగు సాన పట్టించే చార్జీ 200 రూపాయలకు పెంచాలని పట్టణ ప్రాంతా కూలీలకు ఉపాధి పనులు కనిపించాలని చేసిన పనులకు డబ్బులు వారం వారం చెల్లించాలని చట్టంలో ఉన్న దాన్ని అమలు పరచకుండా సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉపాధి హామీ పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఉదయం మధ్యాహ్నం పని ప్రదేశంలో ఫోటో సిస్టం డ్రోన్ల పర్య పద్ధతులు అవలంబించడం దారుణమని ఈ విధానాలను వెంటనే తొలగించి ఆరు గంటల పనికి రోజు కూలి 600 రూపాయలు వచ్చే విధంగా పని ప్రదేశాల్లో సౌకర్యాలను కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం అమలు చేసే విధంగా కూలీల సమస్యలు అన్ని పరిష్కరించే విధంగా ఈ సదస్సు దోహద పడాలని ఈ సదస్సుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క రాజ్యసభ సభ్యులు శివదాసం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ హాజరవుతున్నారని ఈ సదస్సు జయప్రదం చేయడానికి అత్యధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ పనులు చేసే కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, అధ్యక్షులు గుండ్ర రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, సూర్న తిరుపతి, పండుగ యాదగిరి, నారాయణ, శీల లక్ష్మయ్య, బాలరాజు, బాలమణి, కనకవ్వ పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సుగుణ

సిరికొండ, మే 7( ప్రజా జ్యోతి):
సిరికొండ మండల కేంద్రంలో సూర్యవంశం మారుతి రావు కుమారుడు, ఆర్మీ జవాన్ రాజే శ్వర్ (32) గత వారం రోజుల కిందట ఉత్తర ప్రదేశ్ లో ఆర్మీ విధులు నిర్వహిస్తుండగా హ ఠాత్ గా గుండె పోటు తో మ ర ణించారు.



ఆర్మీలో దేశ సేవకుడి గా 14 సంవత్సరాలు విధులు నిర్వహించాడు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణ శుక్రవారం వారి కుటుంబ స భ్యుల ను పరామర్శించి, ఓదా ర్చారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు షేక్ ఇమామ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నా రు.

## అధిక సాంద్రత ప్రత్తి సాగుతో అధిక లాభాలు

### -ఏ ఓ నాగేందర్ రెడ్డి

మర్కూక్ జూన్ 07(ప్రజాజ్యోతి )
అధిక సాంద్రత పద్ధతిలో లో పత్తి సాగు చేయడం వలన దిగుబడులు గణనీయంగా పెరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా మరియు 20 నుండి 30 వరకు



వస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ పద్ధతి సాగు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.హఎకరాకు 25-30 కేజీ ల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం పెరగడం, పంటకాలం పెరగడం, తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రావడం లేదు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ రైతులు రాశి ప్రతినిధి మనోజ్ పాల్గొన్నారు.

## అమావాస్య రోజు పని బంద్

### భవన నిర్మాణాల సంఘాల తీర్మానం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : అమవాస్య రోజు పని బంద్ చేయాలని 14 భవన నిర్మాణాల సంఘాలు తీర్మానం చేశాయని జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ తెలిపారు. సిద్దిపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘాలు గౌరవ



అధ్యక్షులు,14 రంగాల అధ్యక్షులు కార్యదర్శులు కలిసి సమావేశంలో ప్రతి నెల అమవాస్య రోజున పని బంద్ చేయాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కావున వారి వారి సంఘాల అధ్యక్షులు సంఘంలో ఉన్నటువంటి సభ్యులకు ఇట్టి విషయం వివరించగలరనీ కోరారు. లేనియెడల సంఘం తీసుకున్నటువంటి నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తీర్మానించినట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో భవన నిర్మాణాల సంఘాల నాయకులు, సుతరి సంఘం అధ్యక్షుడు నర్సింహులు, మురళి, సెంట్రింగ్ పరశురాములు, ప్లంబర్ భాష, వెల్డింగ్ శ్రీనివాస్, కలర్ మల్లేశం మార్బుల్ సంజీవులు పిఓపి అత్తర్, కార్పెంటర్ యాదగిరి, జగదీష్, బి. యాదగిరి, మల్లేశం, కనకయ్య, కరుణాకర్, టౌన్ అధ్యక్షుడు ఈర్ల సత్యం పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య

రాయపోల్ జూన్ 7 ప్రజా జ్యోతి
ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడం జరుగుతుందని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహబడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంహహప్రైవేట్ పాఠశాలలకు దీటుగాహ ప్రభుత్వ బడులలోహనాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుంది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను ప్రభుత్వమే అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయబడుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోహప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు సుధాకరరెడ్డి, సుధాకర్, మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్, శ్రీనివాస్, విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలి:పీడీ ఎస్ యు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్07: విద్యాసంస్థల పునర్ ప్రారంభ సందర్భంగా విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలనీ పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు.నారాయణపేట జిల్లా "ఆర్టీసీ డిఎం"సాయి సుధా గారికి పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు





విద్యను అభ్యసించడానికి రావాలంటే వారికి రవాణా సౌకర్యం చాలా అవసరం.రవాణా సౌకర్యం సరిగా లేకపోతే మధ్యతరగతి విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఒకపక్క ఉన్నది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రయాణికులకు ఫ్రీ బస్సు ప్రయాణం పెట్టడంతో బస్సులు కిక్కిరిసిపోతున్న పరిస్థితి.ఈ ప్రభావం విద్యార్థుల మీద ఎంతగానో చూపించే పరిస్థితి కూడా కనిపిస్తా ఉందని స్పష్టంగా అర్థం అవుతుంది."ఆర్టీసీ డిఎం" అధికారులు చొరవ తీసుకొని విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా.విద్యార్థులకు అనుకూలంగా క్లాసెస్ ప్రారంభమై టైం కు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లను నడిపించాలని అన్నారు.తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను (ఆర్టీసీ డిఎం సాయిసుధా)కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు,బన్నీ,మహేష్,లాలేష్,అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ రేంజర్ అంబాసిడర్ గా కోనేదల ఉపవాసన

**- అపోలో హాస్పిటల్ ట్రస్ట్ తో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా ఒప్పందం**

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 7: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అర్ధాంగి కొణిదల ఉపవాసనను ప్రపంచవ్యాప్తంగా వన్నె ప్రాణుల సంరక్షణ




కోసం వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్గా(డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్) ఇండియా విభాగానికి నేషనల్ రేంజర్ .

**అంబాసిడర్ గా ఉపవాసన నాలుగేళ్ల పాటు పదవిలో కొనసాగింపు**

డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా భాగానికి అంబాసిడర్ గా నాలుగేళ్ల పాటు ఈ పదవిలో ఉపవాసనా కొనసాగుతుందని అపోలో హాస్పిటల్స్ స్టార్ట్ ఏ హెచ్ సి టి మధ్య ఒప్పందని ట్రస్ట్ అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా అపోలో హాస్పిటల్స్ సామాజిక సేవా కార్యక్రమాలలో విభాగానికి ఉపవాసన వైస్ చైర్మన్ గా ఉన్న సంగతి విధితమే. ఈ ఒప్పందంలో భాగంగా దేశంలో ఎక్కడైనా పులుల సంరక్షణ కేంద్రంలో గాయపడిన వారికి అపోలో ఆస్పత్రిలో వారికి నాణ్యమైన వైద్యం అందిస్తామని నేషనల్ అంబాసిడర్ ఉపవాసనా పేర్కొన్నారు.

**అటవీ జంతువులను సంరక్షించేవారు వీరులు**

అటవీ లోతట్టు ప్రాంతంలో క్రూర మృగాలను సైతం సంరక్షించే అటవీ సిబ్బంది అజ్ఞాత వీరులని నేషనల్ రేంజర్ అంబాసిడర్ ఉపవాసన కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో అటవీలో ఉన్న జంతువులను సంధించడంలో ప్రకటి సిబ్బంది సాహసోపేతమైన నిర్ణయాలతో సంరక్షించడంలో అజ్ఞాత వీరులు శూరులని ఆమె వివరించారు. కాగా అటవీ ప్రాంతానికి కాపాడడంలో వారికి అలుపు అన్నది లేదని విధి నిర్వహణలో నిరంత ప్రక్రియగా కొనసాగిస్తారని ఈ సందర్భంగా నేషనల్ రేంజర్ అంబాసిడర్ కొణిదల ఉపవాసన గుర్తు చేశారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

దేవరకద్ర, జూన్ 7 (ప్రజా జ్యోతి): ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరని భూత్పూర్ ఏబీపీఎం రవీందర్ అన్నారు. శుక్రవారం అడ్డాకుల పోస్ట్ ఆఫీస్ పోస్ట్



మ్యాన్ ఎస్.ఎ. సలాం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలు పోస్ట్ మాన్ గా అడ్డాకుల గ్రామానికి సేవలను అందించిన సలాం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మురహరి, షఫీ అహ్మద్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించిన:ఉపాధ్యాయులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్07: శుక్రవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ నారాయణపేట మండలంలోని జజాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఉపాధ్యాయ బృందము శుక్రవారం బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు జీవితంలో వెలుగునిస్తుందని ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనటువంటి విద్య విద్యార్థికి అన్ని సౌకర్యాలు కలిగినటువంటి నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికి బడిబాట కార్యక్రమంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప శ్రీమతి మాధవి,మధుసూదన్ రావు లక్ష్మణ్ భాను ప్రకాష్,కృష్ణవేణి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపత్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 07: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం,నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి






డాక్టర్ మల్లురవి,భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అలంపూర్ నియోజకవర్గంలోని శుక్రవారం శాంతినగర్ కేంద్రంలో అమరవీరుల స్థూపంకి పూలమాలవేసి స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ కి పూలమాల వేసి.ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రెటరీ అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ,సంపత్ కుమార్ పాల్గొన్నాడు.సంపత్ కుమార్ మాట్లాడుతూ..గడచిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అలంపూర్ ప్రాంతం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ప్రజల సమస్యలను పక్కనపెట్టి అక్రమ దందాలతో బిఆర్ఎస్ నాయకులు ధనార్జన చేసుకున్నారని విమర్శించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో నేను ఓడిపోయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన అలంపూర్ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నాడు. పార్లమెంటు ఎన్నికల కంటే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అల్లంపూర్ అభివృద్ధి కొరకై పెండింగ్లో ఉన్నటువంటి పనులు కొరకై నేను మాట్లాడినప్పుడు దానికి సానుకూలంగా స్పందిస్తూ అసెంబ్లీలో నువ్వు ఓడిపోయావు ను అనే దాని విషయాన్ని వదిలేసి ముందు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మంచి మెజార్టీతో డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని,అప్పుడు కచ్చితంగా మీకు ఏ పని కావాలలో కచ్చితంగా నేను నెరవేర్చు బాధ్యత నాది అని అంత మాత్రమే కాకుండా ఎన్నికల ముందు ఏవైతే మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వాటిని మరియూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలంపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి పనులు కూడా పూర్తి అయ్యే విధంగా చేపడతానని ముఖ్యమంత్రి నాతో మాట్లాడడం జరిగింది. వచ్చే జూలై నెల పదో తేదీ వరకు అలంపూర్ నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రికి అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజలకు వైద్యం చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేకాకుండా మల్లమ్మ కుంట, పంచాయతీరాజ్ రోడ్లు ఆర్ అండ్ బి రోడ్లకు భారీ బడ్జెట్ తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నాడు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిందని అల్లంపూర్ తాలూకాలో ఏది కావాలన్నా ప్రజలకు కొదవ ఉండదని సంపత్ కుమార్ హామీ ఇచ్చాడు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలంపూర్ నియోజకవర్గంలోనే కాక రాష్ట్రమంతట భారీ విజయం సాధిస్తుందని సంపత్ కుమార్ మాట్లాడాడు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద చెరువు తూముల మరమ్మత్తులు మరమ్మత్తులు చేపట్టండి

**-తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 07 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల పెద్ద



చెరువు తూములు శిథిలావస్థకు చేరుతున్నాయని తక్షణమే అధికారులు తూముల మరమ్మతులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మఖ్తల్ పెద్ద చెరువు తూములు పూర్తిగా పాడైపోతున్నాయని అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో చెరువులోని నీరు వృధాగా పోవడానికి ఆస్కారం ఉందని పెద్ద చెరువు ఆయకట్టు కింద 500 ఎకరాల కాస్తూ జరుగును. రైతులు నష్టపోతారు, కాబట్టి ఇకనైనా ఇరిగేషన్ అధికారులు చెరువులు సందర్శించి మరమ్మత్తు పనులు చేపట్టడం ఎంతైనా అవసరం ఉందని తూములు పాడైపోవడంతో పొలాలకు నీళ్లు వదలడానికి ఇబ్బందికరంగా మారుతున్నది. అదే విధంగా చెరువు నుంచి పొలాలకు నీళ్లు వెళ్లేందుకు కాల్వలు కూడా సరిగ్గా లేవు, దానితోపాటు కోట్ల రూపాయలతో మఖ్తల్ పెద్ద చెరువును మినీ ట్యాంకుబండుగా గత ప్రభుత్వం మార్చినది,కానీ చెరువు కట్టపై పిచ్చి చెట్లు ఏపుగా పెరిగి నడవడానికి రాకుండా ఇబ్బందికరంగా మారాయని రాత్రి వేళలో దొంగల భయంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కావున ఇరిగేషన్ అధికారులు చెరువు



కట్టను పరిశీలించి పనులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే రైతు పక్షపాతిగా రైతులతో పనులు పూర్తి చేసే వరకు ఇరిగేషన్ ఆఫీసును ముట్టడిస్తానని హెచ్చరిస్తున్నామన్నారు.

అంతేకాకుండా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు ముఖ్యంగా దృష్టి పెట్టవలసిన విషయం గత కొన్నేళ్లుగా పెద్ద చెరువు ఆయకట్టు పొలాలకు చెరువు నీరు వెళ్లే పిల్ల కాలువలు పూడికతీయుటకు నోచుకోలేక కాలువలే కనపడకుండా పోయాయని అంతేకాకుండా కొందరు రైతులు అట్టి కాలువలను తొలగించి పొలాలను సాగు చేసుకున్నారని సంబంధిత అధికారులకు ఆదేశించి పిల్ల కాలువలను పూడిక తీసి యధావిధిగా చెరువు నీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# అభివృద్ధి పనులపై ఇక ప్రత్యేక దృష్టి

**అన్ని డివిజన్ ల సమగ్ర అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, జూన్ 7, (ప్రజాజ్యోతి): ఎన్నికల కోడ్ కారణంగా నియోజక వర్గంలో నిలిచి పోయిన అభివృద్ధి పనులపై ఇక ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో మల్కాజిగిరిని ముందుకు తీసుకుని వెళతానని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన, తన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో డివిజన్ లలో అభివృద్ధి పనుల విషయమై సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్కాజిగిరి నియోజక వర్గం రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కలిగించేందుకు రైల్వే ఉన్నతా ధికారులతో, డ్రైనేజీ, త్రాగు నీరు సమస్యల పరిష్కారానికి జలమండ లి ఉన్నత అధికారులతో, పలు కాలనీలలో బాక్స్ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కూడలిల సుందరీకరణ తదితర పలు అభివృద్ధి పనుల గురించి ఆయా విభాగాల అధికారులతో కూలంకు షంగా చర్చించామన్నారు అభివృద్ధి పనుల ప్రతి పాదనలను సిద్ధం చేసి , టెండర్ అయి మధ్యలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తామన్నారు. టెండరై ప్రారంభించబో యే పనుల కోసం జరుగు తున్న పనులను, గురించి పలుమార్లు సంబంధిత ఉన్నత అధికారులకు లేఖ లు అందజేశానని తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ చింతల శాం తి శ్రీనివాస్ రెడ్డి, గౌతంన గర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశు రాంరెడ్డి, రావుల అంజ య్య, జేపీసీ వెంకన్న, జీకే హనుమంతరావు, కొత్త పల్లి ఉపేందర్ రెడ్డి, సయ్యద్ ఖలీల్ , వి.శ్రీనివాస్ గౌడ్, మండలి చిన్నాయాదవ్ , ఇబ్రహీం,



భాగ్యానంద్, గౌలీకర్ శైలేంధర్, వంశీ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రూ.1.20 కోట్లతో యూనిఫామ్ ల తయారీ

**- ఈనెల 10 లోపు స్కూల్ యూనిఫాంలు అందించాలి**

**- ఆదికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 7(ప్రజా జ్యోతి): స్కూల్ యూనిఫామ్ లను



విద్యార్థులకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే తయారు చేయబడిన స్కూల్ యూనిఫామ్ (ఏకరూప దుస్తులు) లను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను మహిళా సంఘాలు మంచి నాణ్యత, డిజైన్ తో తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. స్కూల్ యూనిఫామ్ లలో మార్పులు చేర్పులు ఉంటే సరిచేయాలని ఆయన సూచించారు. జిల్లాలో యూనిఫామ్ ల తయారీకి కోటి 20 లక్షల రూపాయలు కుట్టు కూలి కింద ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 వ తేదిలోపు యూనిఫామ్ లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యూనిఫామ్ ల పంపిణీలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, అడిషనల్ డిఆర్డిఓ సరోజ, డిపిఎం లు రామ్



మూర్తి, నర్సింలు, జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించిన:ఉపాధ్యాయులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్07: శుక్రవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ నారాయణపేట మండలంలోని జజాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఉపాధ్యాయ బృందము శుక్రవారం బడిబాట కార్యక్రమం ఘనంగా





నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు జీవితంలో వెలుగునిస్తుందని ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనటువంటి విద్య విద్యార్థికి అన్ని సౌకర్యాలు కలిగినటువంటి నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికి బడిబాట కార్యక్రమంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప శ్రీమతి మాధవి,మధుసూదన్ రావు లక్ష్మణ్ భాను ప్రకాష్,కృష్ణవేణి పాల్గొన్నారు.


## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 07 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2024-25 విద్యాసంవత్సరానికై ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందనిజూన్ 14వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని మఖ్తల్ పట్టణ మరియు వివిధ గ్రామాల




మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ అన్నారు. %ఋుూు.జ్ర్త్ర.+శీజ.ఱఅ% సైట్ ద్వారా పాలమూరు యూనివర్సిటీ అనుబంధంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మఖ్తల్ కోడ్ 66666 ను ఎంపిక చేసుకొని కావాల్సిన కోర్సుకు అప్లై చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళ్ళుగా సుదీర్ఘ పోరాటం చేసిన తరువాత వచ్చిన ఈ సువర్ణావకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే సంబంధిత అధికారులకు కళాశాల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసేలా చూడాలని సూచించామని వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర్ ఉపాధ్యక్షుడు నిఖిల్,సంయుక్త కార్యదర్శి వినయ్, శరణ్,రాజు పాల్గొన్నారు.

## కనుల పండువగా సంతోషిమాత అమ్మవారి పూజలు

**- అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు**

**- భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ**

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 7:

- నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో గల, సంతోషిమాత దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర జేష్ట మాసం పాడ్యమి సందర్భంగా శుక్రవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్ శర్మ తెలిపారు. ఆలయంలో సంతోషిమాత అమ్మవారికి శాస్రోక్తంగా ఉదయం ప్రత్యేక ద్రవ్యాలతో, అభిషేకం అలంకరణ మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, ఉద్యాపనం కలశ పూజలు వడిబియ్యం డోలారోనా భక్తులచే నిర్వహించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యాలు నివేదన మహా మంగళహారతి చేశారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అన్నదాన ప్రసాద పంపిణీ కార్యక్రమంలో కొత్త రేవతి శ్రీనివాసులు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో మహతి ప్రదర్శించిన అమ్మవారి నృత్య ప్రదర్శన పలువురు భక్తులకు ఎంతో గాను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాలిపెద్ది భాగ్యమ్మ, రాజేశ్వరి, శివకుమార్, వేణుగోపాలరావు, భక్తులు సరస్వతి, రాజేశ్వరి, జ్యోతి రమాదేవి , బాల్లీశ్వరి మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## స్వయం ఉపాధి వైపు యువత అడుగులు వేయాలి

తుంగతుర్తి జూన్ 7 (ప్రజా జ్యోతి)

స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని 10 మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో తూర్పు గూడెం గ్రామానికి చెందిన గుండగాని రామకృష్ణ నూతనంగా ఏర్పాటు



చేసిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఎలక్ట్రికల్ సానిటరింగ్ షాపును శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండే రామ్మూర్తి, గుడిపూడి నారాయణరావు, మేనేని మాధవరావు, గుండగాని సుధాకర్, కొండ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, అక్కినపల్లి రాములు ఉప్పల శ్రీనివాస్, బొంకూరి సుమన్ ,రంజిత్ జనార్ధన్ బొంకురి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి (జే సి జె)మోడల్ టెస్ట్ కరపత్రము విడుదల

జయప్రదంచేయాలనిమామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు పిలుపు

రామన్నపేట జూన్ 7 ప్రజా జ్యోతి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్ (జెసిజె) మోడల్ టెస్టును 9వ తేది న ఉ10 గంటలకు అంబేద్కర్ లా కాలేజీలో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లో



జరిగేహోమోడల్ టెస్ట్ కరపత్రాన్ని రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ సీనియర్ అడ్వకేట్ జనుకల ప్రభాకర్ గార్లు కరపత్రం విడుదల చేయడం జరిగింది అనంతరం ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యం, ఆసక్తి కలిగిన న్యాయవాదులందరూ ఈ మోడల్ టెస్టు రాయడం ద్వారా అనుభవం ఏర్పడుతుందని రాబోయే కాలంలో జూనియర్స్ సివిల్ జడ్జి పోస్టులను కూడా సొంతం చేసుకోవచ్చని వారు అన్నారు న్యాయవాదులందరూ మోడల్ టెస్ట్ హాజరై టెస్ట్ వ్రాయాలని ఈ సమాచారాన్ని అందరి న్యాయవాదులకు చేరవేసి పెద్ద సంఖ్యలోహా న్యాయవాదులు మాడల్ టెస్ట్ లో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు,. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, సుక్క శ్రవణ్ కుమార్, దినేష్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ప్రారంభం..

దేవరకొండ జూన్ 7( ప్రజా జ్యోతి )

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





ప్రైవేటు విద్యాసంస్థల్లో రోజురోజుకు పెరుగుతున్న ఫీజులను అప్పులు చేసి చేసి మరి తమ పిల్లలను చదివిస్తున్నారు అలాంటి విద్యనే తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలిగిన అంగన్వాడి కేంద్రంలో మెరుగైన విద్యను అందిస్తున్నారని మరియు పిల్లలకి కావాల్సిన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతోపాటు మంచి పౌష్టికాహారం,భోజనం కల్పిస్తున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాసం అంబేద్కర్, అంగన్వాడి టీచర్ కమలమ్మ, ఆయా కళమ్మ ఆశ కార్యకర్త ధనమ్మ, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

చిలుకూరు జూన్ 7 (ప్రజా జ్యోతి):

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ శుక్రవారం మండల పరిధిలోని రామ్ నగర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను



అందించడంతోపాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా వెంకయ్య, సహ ఉపాధ్యాయుడు వీరబాబు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లేపల్లి దేవాలయం వద్ద ముగిసిన బహిరంగ వేలం పాట.. 27.72 లక్షల రాబడి

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజా జ్యోతి ): నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో ప్రసిద్ధిగాంచిన కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద విక్రయాల హక్కుల కోసం శుక్రవారం జరిగిన బహిరంగ వేలం పాటలు ప్రశాంతంగా ముగిశాయని దేవాలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. సంవత్సరం కాలం పరిమితి లో వివిధ రకాల వస్తువుల విక్రయాలు, సేకరణల కోసం ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే బహిరంగ వేలం పాటలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ పరిశీలకులుగా దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందినవారు పెద్ద ఎత్తున పాల్గొని హక్కులు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు 17 లక్షల 80 వేలకు రాళ్ళావాగుతండా కు చెందిన ధీరావత్ పున్నా నాయక్ దక్కించుకోగా, పూలు అమ్ముకునే హక్కు కల్లేపల్లి గ్రామానికి చెందిన మాలోత్ భీమా నాయక్ 2 లక్షల 22 వేలకు, లడ్డు ప్రసాదాలు అమ్ముకునే హక్కు కల్లేపల్లి గ్రామానికి చెందిన మాలోత్ రవి నాయక్ 6 లక్షల70వేల రూపాయలకు దక్కించుకున్నారు. వేలంపాటల ద్వారా దేవాలయానికి 26.72 లక్షల ఆదాయం సమకూరినట్లు, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 4.57లక్షల అదనంగా వచ్చిందని ఈవో కొండారెడ్డి తెలిపారు.కాగా దున్నపోతులు సమకూర్చుకునే హక్కు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు సేకరించే హక్కుల పై నిర్వహించిన వేలం పాటలో గత సంవత్సరం కంటే తక్కువగా ఆదాయం రావడం తో వాటిని రద్దుచేసి తిరిగి ఈనెల 14వ తారీకున వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఈవో కొండారెడ్డి, దేవాలయ చైర్మన్ ధీరావత్ భాష్యా నాయక్ లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీమ,సోమయ్య,జానకి రాములు,తాజా మాజీ సర్పంచ్ మాలోత్ జనార్ధన్ నాయక్,ఎంపీటీసీ ధీరావత్ శారదా పాచ్చు నాయక్, వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్, పూజారులు ధీరావత్ వెంకటేశ్వర్లు నాయక్,రాంమ్మోహన్,దస్య, ఎర్ర నాయక్, కోటేష్, లింగా నాయక్,మేఘ,వాగ్యా, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన ప్రారంభించి, బీసీ రిజర్వేషన్లు 42-శాతానికి పెంచాలి : తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కుల గణన చేపట్టి



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలను ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల లో లబ్ధి పొందుటకు వాడుకుంటున్నాయన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు 42శాతం పెంచుతామని హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా బీసీలకు పెంచవలసిన రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకపోవడం బాధాకరం అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచినట్లయితే బీసీలు సర్పంచులు, ఎంపిటీసీ, జడ్పిటిసి, వార్డు కౌన్సిలర్ లుగా ఎక్కువమంది ఎన్నికయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి బీసీలందరూ రాజకీయ పార్టీల కు అతీతంగా ముందుకు వచ్చి ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు.బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.లేని పక్షం లో బీసీలందరం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, నరేష్, ఎర్రబెల్లి గంగాధర్, రవి, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడి బాట నిర్వహించాలి

బడి బాట లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

శ్రీరంగాపురంలో బడిబాటను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ అశోక్

కోదాడ టౌన్ జూన్ 7 ( ప్రజా జ్యోతి)

విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాటలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం కోదాడ మండలంలోని శ్రీరంగాపురంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలు తల్లిదండ్రులకు అవగాహన పరచాలన్నారు. రోజువారీగా విద్యార్థుల నమోదు వివరాలను మండల విద్యాధికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలన్నారు. బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు బడిబాట నమోదులో సహకారం అందించాలన్నారు పాఠశాలలు పున ప్రారంభమయ్యే నాటికి అమ్మ ఆదర్శ కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు. పాఠ్య పుస్తకాలు విద్యార్థుల దుస్తులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు భానుమతి, కళావతి తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ

పార్లమెంట్ ఎన్నికల్లో 70 వేల మెజారిటీ ఇచ్చిన తుంగతుర్తి ప్రజలకు ధన్యవాదాలు

అన్ని రంగాల్లో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు: ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి జూన్ 7 (ప్రజా జ్యోతి):

తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఐదు సంవత్సరాల పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తానని అలాగే తుంగతుర్తి నియోజవర్గం ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో 70 వేల మెజారిటీ ఇచ్చిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారంనాడు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఎంతోమంది హేమ హేమేలు పోటీ చేసి గెలిచారే తప్ప వారికి మెజారిటీ రాలేదని ఆయన చెప్పారు చెప్పారు పార్లమెంటు ఎన్నికల్లో కూడా నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ వచ్చిందని చెప్పారు అలాగే నియోజకవర్గంలోని తండాలకు సిసి రోడ్లను మంజూరు చేస్తానని ఇప్పటికీ కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు పూర్తయి అయ్యాయని అలాగే విద్య వైద్యంతో పాటు నియోజకవర్గంలోని తిరుమలగిరి తొండ మాలిపురం తాటిపాముల అనంతరం నందపురం గ్రామాలకు శ్రీరామ్ సాగర్ జలాల ద్వారా సాగునీటిని రప్పిస్తానని చెప్పారు ఇందుకోసం తన జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో మాట్లాడి విషయాన్ని చర్చిస్తానని ఆయన అన్నారు అలాగే నియోజకవర్గంలో గ్రామాలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని గత ప్రభుత్వంలో



ఇసుక దొంగలు రోడ్లన్నీ గుంతలు చేశారని వాటిని పునర్నిర్మాణం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో చర్చించి రోడ్డు పనులు ప్రారంభమయ్యేటట్టు చేస్తానని అలాగే తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అలాగే జిల్లా మంత్రుల సహకారంతో మంజూరు చేయించా చెప్పారు త్వరలోనే కళాశాలను ప్రారంభించడానికి సన్నాహాలు పూర్తి చేస్తానని చెప్పారు గతంలో వెనుకబడితి నియోజకవర్గం జిల్లా మంత్రులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి

డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు తన శ్రమను గుర్తించి ఎన్నికలు అత్యధిక మెజార్టీతో పాటు తన సేవలకు ప్రతిఫలంగా ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన చెప్పారు గతంలో ఏ పార్టీ నుండి పోటీ చేసిన నాయకుడికి రాని మెజార్టీ తనకు 52,000 మెజార్టీ ఇచ్చి ఈ ప్రజలంతా తనకు మద్దతు పలికారని చెప్పారు అలాగే నేడు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి 70000 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చి మరో మరో జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం చరిత్ర సృష్టించిందని ఆయన చెప్పారు ఇదంతా మందుల సామేతలు కృషినని ఆయన చెప్పారు తుంగతుర్తి గడ్డ మందుల షామీర్ అడ్డా అనే పదాన్ని ఈ ప్రాంత ప్రజలు నేర్పించారని ఆయన చెప్పారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమాలు తాను ఈ నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు పల్లెలు ప్రతి ఇంటికి ప్రజలు చేయంతనేవంతం చేశానని తను ప్రతి వ్యక్తికి తెలుసునని అందుకే తనను ఎన్నికల సమయంలో ప్రచారానికి సమయం లేకున్న ప్రజలందరూ గుర్తించి గెలిపించాలని ఆయన చేయడానికి నిధులు చేయాలని విన్నవిస్తానని ఆయన చెప్పారు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించాలని ఆయన కోరారు అలాగే తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ అరువ పెల్లి మండలాలలో సీసీ రోడ్డుతో పాటు తారు రోడ్లను కూడా మంజూరు చేయిస్తానని ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన విలేకరుల సమావేశంలో అన్నారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ చాగంటి అనసూయ రాములు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ జుమిలాల్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరు అంబేద్కర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ కందుకూరి లక్ష్మయ్య దాచేపల్లి వెంకన్న ఎస్టీ సెల్ నాయకులు రామోజీ ఆవిలమల్లు పత్తేపురం సుధాకర్ తొండ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టాస్క్ శిక్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- కిట్స్ లో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు పైథాన్ డిజాంగ్ పై ప్రత్యేక శిక్షణ
- టాస్క్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
- అకడమిక్ అడ్వైజర్ నాగేశ్వరరావు

కోదాడ టౌన్, జూన్ 7(ప్రజాజ్యోతి):

టాస్క్ శిక్షణలతో బీటెక్ విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి ,అవకాశాలు కలుగుతాయని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ అడ్వైజర్. పోతుగంటి ,నాగేశ్వరరావు,డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు లు అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణా



తరగతులను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యత కోసం కళాశాల యాజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ బిటెక్ విద్యార్థులకు పైథాన్,డిజాంగ్ పై ప్రత్యేక శిక్షణ ఉన్నత లక్ష్యాల సాధనకు ఎంతో దోహదపడుతుందన్నారు కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాస్క్ ట్రైనర్ రాకేష్ విద్యార్థులకు ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణారావు, హెచ్వోడీలు అధ్యపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను వెంటనే పూర్తి చేయాలి

- పివైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ

భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి):

పట్టణ శివార్లలో ఉన్న స్మశానవాటి నిర్మాణం పనులు నత్తనడకన జరుగుతున్నాయని, వాటిని వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ




కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ శ్మశాన వాటికలో స్నానపు గదులు, నీటి సదుపాయం లేక అంత్యక్రియలకు వచ్చిన ప్రజలు ముక్యంగా ఆడవాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాబట్టి స్మశానవాటికను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరిబాబు అశోక్ సాయి గణేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకులు జితేందర్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

కొండమల్లేపల్లి, జూన్ 07, ప్రజా జ్యోతి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నేడు శుక్రవారం రోజున కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



ఆధ్వర్యంలో మన కార్యాలయం మన అందరి కార్యాలయంలో దోనియల గ్రామ పంచాయతీ కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు జితేందర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్విన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, సురేందర్ రెడ్డి, సైద నాయక్, రమేష్ నాయక్, కూర సాలయ్యా, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## 7 క్వింటాళ్ళ పి డి ఎస్ బియ్యం స్వాధీనం.. ఇరువురిపై కేసు నమోదు

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ మండలంలోని బాధలాపురం గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన ఏడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కైగూరు నరేష్ కుమార్ శుక్రవారం తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న తమకు బాదలాపురంలో ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం ఉన్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో గ్రామానికి చేరుకుని బంటు కృష్ణ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 15 బస్తాల్లో నిలువచేసిన పిడిఎస్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు.



కృష్ణను విచారించగా అదే గ్రామానికి చెందిన తన సోదరుడు బంటు వెంకటేశ్వర్లు లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయించేందుకు పిడిఎస్ బియ్యాన్ని తన ఇంట్లో నిల్వ చేసినట్లు ఒప్పుకోవడంతో ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.ఎవరైనా పిడి ఎస్ బియ్యం అక్రమ రవాణాకు, వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు




**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 07** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అధికారులు హెచ్చరించారు. అనుమతి లేని విత్తనాలు,ప్రభుత్వ నిషేధిత రసాయన మందుల అమ్మకాలు జరిపితే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. మండల కేంద్రంలోని పలు షాపుల్లో, విత్తనాలు, ఎరువులు, పురుగులమందుల దుకాణాలను శుక్రవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లు, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను, ఎక్స్పైయిరి తేదీలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆమోదిత విత్తనాలను అమ్మలని,రైతులకు పూర్తి వివరాలతో కూడిన రశీదు ఇవ్వాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, పురుగుల మందులు విక్రయించవద్దన్నరు. దుకాణం ఎదుట స్టాక్, ధరలు,విత్తనాల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అమ్మకాలు రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షబ్బీర్, వ్యవసాయ అధికారి పద్మ, ఎస్ఐ సుధీర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులంటే అంత చులకనా

- దళితులకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాన్ని వేరే చోటుకు మార్చిన భీంగల్ సీడీపీఓ
- తమ అంగన్వాడి కేంద్రాన్ని మా కాలనీలోనే యధావిధిగా నడపాలి



**సిరికొండ జూన్ 7 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** దళితులంటే అంత చులకన మేము సమాజంలో మనుశులము కాదా అని రాళ్ల రామడుగు గ్రామ దళితులు భీంగల్ సిడిపిఓ స్వర్ణలత కు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ తాళ్ల రామడుగు దళిత వాడనుండి రాజన్న పల్లి వడ్డెర కాలనీకి 2.5 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలంటే గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు అంత దూరం నడుచుకుంటూ వెళ్లి అంగన్వాడి కేంద్రంలో పాలు పౌష్టికాహారం గుడ్లు తీసుకొని రావడం చాలా ఇబ్బందిగా ఉందని, గతంలో అంగన్వాడి కేంద్రం మా గ్రామంలోని దళితవాడలోనే ఉండేదని ఇప్పుడు మమ్మల్ని చిన్నచూపు చూస్తూ వడ్డెర కాలనీకి చెందిన అంగన్వాడీ కేంద్రానికి మా స్ట్రేంత్ ను అప్పజెప్పడం మమ్మల్ని అవమానించినట్లేనని, అంగన్వాడి సూపర్వైజర్ ప్రియదర్శిని ఆ గ్రామంలోని దళితులను చిన్నచూపు చూస్తున్నారని, ఇకనైనా స్వర్ణలత మేడం కళ్ళు తెరిచి దళితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులింటి రంజిత్, సురేష్, దర్శనం రంజిత్, సతీష్ ,20 మంది గ్రామ యువకులు పాల్గొన్నారు

## బిచ్కుందలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం



**జూన్ 7 బిచ్కుంద ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా అవగాహన కల్పించారు .ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కానున్నాయని పాఠశాల ఉపాధ్యాయురాలు గాయత్రి అన్నారు. శుక్రవారం బిచ్కుంద గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఆంగ్ల మాధ్యమంపై అవగాహన కల్పించారు. బడీడు పిల్లలను గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యతను వివరించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. మారుతోన్న కాలానికనుగుణంగా సమాజంలో పిల్లల అద్భుతమైన భవిష్యత్తుకు ఇంగ్లీష్ మీడియం అనివార్యమైందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతతో కూడిన బోధన ఉంటుందని, అందరూ ముందుగా సర్కార్ బడుల్లో చేరడానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణ టీచర్, జ్యోతి టీచర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**నాగిరెడ్డిపేట్ జూన్ 07( ప్రజా జ్యోతి)** ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుండి ఈనెల 26 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.మాధవిలత శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025–26 విద్యా సంవత్సరంలో డిప్లమా కోర్సులో ప్రవేశానికి ఈ ఏడాది డిసెంబర్ నాటికి 15 సంవత్సరాల నుండి 22 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 35 శాతం మార్కులు పొందినవారు ఈనెల 26న నిర్ణీత ఫీజుతో యూనివర్సిటీ వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని . 27న ఆన్లైన్లో దరఖాస్తు సవరణకు అవకాశం ఉందన్నారు. మా కళాశాలలో రెండేళ్ల ప్రోగ్రామ్ గల డిప్లమా ఇన్ అగ్రికల్చర్ కోర్స్ లో బాలురకు 20 సీట్లు అందుబాటులో ఉన్నాయని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తలమడ్లలో ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**రాజంపేట ప్రజాజ్యోతి జూన్ 07:-** రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తలమడ్ల ప్రధానోపాధ్యాయులు దొమ్మాట బిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి తలమడ్ల గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిపుణులైన మరియు అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే ప్రవేట్ బడులకు దీటుగా నాణ్యమైన విద్య ఉచితంగా అందించబడుతుందాని,మీ పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అంతేకాకుండా పీఎం శ్రీ లో భాగంగా తలమడ్ల ఉన్నత పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావుసాని యాదవ రెడ్డి,సావుసాని బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు చక్రపాణి, ఆంజనేయులు నరసింహారెడ్డి, నారాయణ, ప్రభాకర్, అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

- అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి దుకాణాలు సీజ్ చేయాలి
- బాన్సువాడ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే పిడి అక్ట్ క్రింద కేసులు నమోదు చేసి దుకాణాలు సీజ్ చేయాలని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. వరినాట్లు ప్రారంభమైనందున రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోకుండా వ్యవసాయాధికారులు అవగాహన కలిగించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదార్ శోభ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ రంగాన్ని సమీక్షిస్తూ టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని పోచారం సూచించారు. రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా అందించాలని సూచించగా ఇప్పటి వరకు 4,600 క్వింటాళ్ల జిలుగు, 1343 క్వింటాళ్ల జనుము విత్తనాలను అందజేశామని, అదనపు కేటాయింపుకు ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రకటించిన విషయాన్ని రైతులకు తెలిపి సన్న ధాన్యం పండించేలా వ్యవసాయ విస్తరణాధికారులు అవగాహన కలిగించాలన్నారు. కొత్తగా ఏర్పడిన మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు పెరిగేలా చూడాలన్నారు. సదరం ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ లో సాంకేతిక కారణంగా వికలాంగులు నష్టపోకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి సదరం సర్టిఫికెట్లు అందించేలా చూడాలని కోరగారాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి ఆన్ లైన్ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెండు పడకల గదుల ఇళ్ల పెండింగు బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని, కొత్త పథకాల అమలు, పాత పథకాల పేరు మార్పులపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. విద్యా శాఖ ను సమీక్షిస్తూ రెండు, మూడు రోజులలో అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద 947 పాఠశాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మత్తు వంటి పనులు గుర్తించి చేపట్టామన్నారు. గతంలో టాయిలెట్స్ యూనిట్ల నిర్మాణానికి 2 ,3 లక్షల వరకు అంచానాలు ఉండగా నేడు క్రింద ఒక లక్ష రూపాయల లోపే టాయిలెట్స్ యూనిట్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా పాఠశాలలను, టాయిలెట్స్ శుభ్రం చేయుటకు ఒక ఉద్యోగి ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, త్వరలో నిర్ణయం వెలువడనుందని,మన ఊరు మన బడి క్రింద 18 కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని సభ్యులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు. పౌర సరఫరాల శాఖ ను సమీక్షిస్తూ ఆరుగాలం కష్టించి పండించి అకాలవర్షాల వల్ల ధాన్యం తడిచి బాధపడుతున్న రైతుల నుండి క్వింటాల్ కు 5 కిలోల చొప్పున తరుగు తీయడం బాధాకరమని, వచ్చే సీజనుకైనా ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు చేయాలని పలువురు సభ్యులు సూచించారు. రైతుల నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తున్న చౌక ధరల దుకాణాల ద్వారా దారుణమైన బియ్యం సరఫరా చేస్తున్నారని, వసతి గృహాలు, పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయలేని పరిస్థితులలో ఉన్నారని సభ్యులు బాధను వ్యక్తం చేయగా వారంలో ఒక రోజు తహసీల్దార్లు తప్పక హాస్టల్స్,స్కూల్స్ సందర్శించి భోజనం రుచి చూసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నామన్నారు. భూగర్భ జలాల పెంపునకు ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో 20 వేల పంపాడ్స్ నిర్మాణాలు చేపట్టాలని ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. ఇజిఎస్ క్రింద 4,285 పనులు చేపట్టి 22 లక్షల 60 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి వితంతు పింఛన్లు మంజూరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించగా తగు ప్రాసెస్ చేస్తున్నామన్నారు. పలు ప్రాంతాలలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని, వర్షాకాలం ప్రారంభమైనందున ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్ శాఖల ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రమాదాలు జరగకుండా చిన్న చిన్న గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని, అవసరమైన దగ్గర బ్రిడ్జిల నిర్మాణం, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. నీటిపారుదల శాఖను సమీక్షిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ 22వ ప్యాకేజి పనులు, మంజీరా ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రైతులు తమ పంట పొలాలకు చెరువుల నుండి మట్టి తీసుకెళ్లుటకు అభ్యంతరం చెప్పవద్దని , రెవిన్యూ, మైన్స్ శాఖల సమన్వయంతో పర్యవేక్షించాలని, రైతుల మధ్య అపోహాలు సృష్టించవద్దని కలెక్టర్ ఎస్ ఈ ని ఆదేశించారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ కార్యక్రమాలను కూడా సమీక్షించారు. ఇదే చివరి జెడ్పి సమావేశమని, గత ఐదేండ్ల నుండి సభలు, సమావేశాలు సజావుగా నిర్వహించి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరింపజేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు చైర్ పర్సన్ శోభ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ చందర్, జెడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా అధికారులు భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్, విజయలక్ష్మి, రాజు, నిత్యానందం,హనుమంత రావు, రవి శంకర్, రాజేంద్ర కుమార్, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ



**నాగిరెడ్డిపేట్ జూన్ 07(ప్రజా జ్యోతి)** నాగిరెడ్డిపేట మండల ప్రజాపరిషత్ కు ఇటీవలే నూతనంగా ఇంచార్జి అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన వినీత దుర్గారెడ్డి శుక్రవారం కామారెడ్డి జిల్లా పరిషత్ సమావేశానికి హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దఫేధర్ శోభ రాజు, జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. నూతనంగా ఎంపీపీ ఎన్నికైన వినీత దుర్గారెడ్డిని వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయాలని ప్రభుత్వపరంగా ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజా సేవే లక్ష్యం కోసం పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్,నాగిరెడ్డిపేట జడ్పిటిసి మనోహర్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు పాల్గొన్నారు.

## జిల్లా నుంచి నూతనంగా ఫిలిం ఫీల్డ్‌కు పరిచయమైతున్న బొంపల్లి హరీష్ బాబు హీరో డైరెక్టర్ బొంపల్లి విష్ణుబాబు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7** కామారెడ్డి నుంచి బొంపల్లి ఫ్యామిలీ నుండి నూతనంగా పరిచయం అవుతున్న హీరో మరియు డైరెక్టర్ గా పరిచయం అయినందుకు కుటుంబ సభ్యులు బొంపల్లి ఫ్యామిలీ ఆనందం వ్యక్తం చేశారు . అదేవిధంగా ఓసి సినిమా నూతనంగా సినీ ఫీల్డ్ వచ్చేవాళ్ళ కష్టాలు ఏ విధంగా ఉంటాయి అనే సినిమా యొక్క కథనం సినిమాలో కామెడీ ఫైట్స్ సెంటిమెంట్స్ డైరెక్టర్ విష్ణు బాబు హీరో హరీష్ బాబు హీరోయిన్ ఇతర నటీనటులు అద్భుతంగా నటించారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ప్రజలు డైరెక్టర్ విష్ణు బాబు ని హీరో హరీష్ బాబుని ఆశీర్వదించగలరని కుటుంబ సభ్యులు బొంపల్లి పరివార్ కోరుకుంటున్నారు.

## కబ్జాకు గురైన సురాయి చెరువు సర్వే చేసిన రెవెన్యూ, ఇరిగేషన్ అధకారులు

**ఎల్లారెడ్డి, జూన్ 7,(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టకింది తండా శివారులోని సురాయి చెరువు అక్రమార్కుల చేతుల్లో కబ్జా కోరల్లో చిక్కుకుంది. అనే శీర్షికన ప్రజా జ్యోతిలో గత నెల 28న వచ్చిన కథనానికి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 65లో ఉన్న సురాయి చెరువు సుమారు 83.05 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో ఇప్పటికే దాదాపుగా 20 ఎకరాలకు పైగా కబ్జాకు గురి అయ్యింది. ఈ విషయమై చెరువు విస్తీర్ణంను మండల సర్వేయర్ అభిలాష్ , నీటి పారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ లు కలిసి ఆటో లెవెల్ మిషన్, జీపీఎస్ ద్వారా సర్వే చేపట్టారు. చెరువు పూర్తి సర్వే చేయడానికి నాల్గు రోజుల సమయం పడుతుందని సర్వేయర్ తెలిపారు. సర్వే పూర్తి చేసి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికను అందజేయనున్నట్లు మండల సర్వేయర్ అభిలాష్, ఇరిగేషన్ ఏ ఈ శ్రీకాంత్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ చైన్ సిబ్బంది, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్‌ను కలిసినా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** రాబోయే వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమస్యల విషయాన్ని చర్చించడం జరిగింది. పలు అంశాలను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వర్షాకాలం నేపథ్యంలో అటూ వ్యాధులు మరియు దోమల నివారణ చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం నుంచి చేపట్టే వలసిన చర్యలు జిల్లా అధికార యంత్రాంగం నుంచి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించడం అదేవిధంగా తాగునీటి నివారణకు కూడా చర్యలను కూడా చర్చించడం రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కామారెడ్డి మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చే విధంగా పట్టణంలో పలు సమస్యలు మరియు వీధి దీపాలు గురించి పార్కు అభివృద్ధి అంశాలను కూడా జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. వీటికి సంబంధించి ఒక రూట్ మ్యాప్ తయారుచేస్తానని వెల్లడించడం జరిగింది. ముఖ్యమంత్రికి అందించే నివేదిక లో కూడా కామారెడ్డి అంశాలను ముందు పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలోని, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణ మూర్తి, చాట్ల వంశీ,పాల్గొన్నారు.

# చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలి



పాపన్నపేట,జూన్ 07(ప్రజాజ్యోతి): హిందువుల ఆరాధ్య దైవమైన గోమాత హత్యలు జరుగుతున్నాయని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు బోలకృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం పాపన్న పేట రాణా ఎస్ఐ నరేష్ కి,తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహ సిల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు.గోహత్య నిషేధ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందులో భాగంగా గోరక్ష ప్రముఖ్ చరణ్,సహ ప్రముఖ్ గోపి తదితరులు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు

* ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.అమృత్



జహీరాబాద్, జూన్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండలం పరిధిలోని చిలపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట శుక్రవారం రెండవ రోజు ఇంటింటికీ తిరిగి 5సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలు సేకరిస్తూ వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరిన చిలపల్లీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.అమృత్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలను కొనసాగిస్తే కొందరు ప్రైవేట్ మోజులో పడి వేలకు వేలు ఫీజులు కడుతు ఇబ్బందుల పాలు అవుతున్నారని ప్రభుత్వ పాటశాల ల్లోనే నాణ్యమైన విద్య ఉందని అన్నారు,అంతేకాక ఉచిత మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,రెండు జతల ఉచిత యూనిఫాం ఇలా ఎన్నో రకాలుగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని తమ ఊరిలోని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.అమృత్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం



పాపన్నపేట,జూన్ 07(ప్రజాజ్యోతి): రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని,నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నాగంకృష్ణ,స్థానిక ఎస్ఐ నరేష్ తెలిపారు.శుక్రవారం పాపన్నపేటలోని విత్తన,ఎరువు దుకాణాలను తనిఖీ చేశారు.రైతులు విత్తనాలు కొనుగులు చేసినప్పుడు దుకాణదారుడు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.రైతులకు అమ్మిన విత్తనాలు,పేర్ల పూర్తి వివరాలు రికార్డులో నమోదు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు జనార్దన్,నాగరాజు,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొని విలేకరి మృతి



కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 7 చెట్టును ఢీకొని విలేకరి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి శివారులోని బట్టెమ్మ గుడి సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుం ది. కుటుంబీకుల కథనం ప్రకా రం. కొల్చారం కు చెందిన మంగ లి మల్లేశం (34) తన బైక్ పై కౌడిపల్లికి సొంత పనుల నిమిత్తం వచ్చాడు. తిరిగి బైక్ పై ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న చెట్టుకు బలంగా ఢీకొన డంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం 108 అంబులెన్స్ లో బాధితున్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే బాధితుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడు మల్లేశం గత కొంతకాలంగా కొల్చారం మండలం సూర్య విలేకరిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృ తునికి భార్య చిన్న వయసు గల ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు మృతి చెందడంతో భార్యాపిల్లల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# బడిని కాపాడుకుందాం..భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం

- విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులదే బాధ్యత
- ప్రయివేటులో బట్టి చదువులు
- సర్కార్ లో గట్టి చదువులు
- మూత పడిన పాఠశాలలను వెంటనే తెరవాలి
- మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్




జగదేవపూర్, జూన్ 7( ప్రజాజ్యోతి): గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, యువతపై ఎంతో ఉందని మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ కె. పరశురామ్ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలం రాంనగర్ లో మూత పడిన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, మూత పడడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పేద వర్గాల పిల్లలకు నిలయాలని, సర్కారు బడులను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ధోరణి మారాలని, తమ పిల్లలను ప్రయివేటు పంపించి వేల రూపాయలు ఖర్చు చేసుకుని అప్పుల పాలు కావడం జరుగుతుందని వివరించారు. చదువును డబ్బులతో కొనుక్కొని భవిష్యత్తులో ఇబ్బందులు పడొద్దని కోరారు. బట్టి చదువులకు ప్రయివేట్ పాఠశాలలు చిరునామాగా మారాయని, గట్టి చదువులకు ప్రభుత్వ పాఠశాలలు కేరాఫ్ అని పేర్కొన్నారు. చాలామంది మేధావులు, విద్యావేత్తలు ప్రభుత్వ పాఠశాలలో చదివారని తెలిపారు. బడి గుడితో సమానమని, గ్రామాల్లో ప్రభుత్వ బడికి మూత పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించాలన్నారు. మన ఊరు.. మన బడి..మన బాధ్యతగా గ్రామంలో యువత విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని కోరారు. జగదేవపూర్ మండలంలో రాంనగర్, అలిరాజ్ పేట, నిర్మల్ నగర్, గోపాల్ పూర్ గ్రామాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం వల్ల కొన్నేళ్ల క్రితం పాఠశాలలు మూతపడ్డాయని చెప్పారు. మూత పడిన పాఠశాలలను పున ప్రారంభించి పేద పిల్లలకు సర్కారు విద్యను అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సామాజిక కార్యకర్తలు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాల్లో చదువుకు దూరమైన పేద పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒకరు తీసుకోవాలన్నారు.

# సమిష్టికృషితో ఎన్నికల ప్రక్రియ విజయవంతం



* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం
* వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి పునఃప్రారంభం

మెదక్(ప్రజాజ్యోతి) : సమిష్టి కృషితోనే ఎన్నికలు విజయవంతమైనయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిందిందన్నారు.ఎన్నికలు,పోలింగ్ ,కౌంటింగ్ నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను, జిల్లా ప్రజలను, పాత్రికేయులను జిల్లా కలెక్టర్ అభినందించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి జూన్ 6 ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్ , ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల పోలింగ్ , కౌంటింగ్ ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. మన జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్ నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7 నుండి సాయంత్రం 06 ఎన్నికల క గంటల వరకే అయినప్పటికీ ఓటర్లు పెద్ద ఎత్తున ఎండలను సైతం లెక్కచేయక ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని, అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే దాదాపు 04% శాతం అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను, జిల్లా ప్రజలను, పాత్రికేయులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందించారు.

**యధావిధిగా ప్రజావాణి :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమం వచ్చే సోమవారం నుంచి యధావిధిగా కొనసాగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఇకపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజలు నేరుగా వచ్చి తమ తమ సమస్యల్ని వినిపించవచ్చు అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మెదక్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు హర్షం



జహీరాబాద్, జూన్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) 2024 పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ తమ సమీప అభ్యర్థి బీబీ పాటిల్ పై 46 వెయ్యిలకు పైగా ఓట్ల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. జహీ రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా రెండవ సారి సురేష్ షెట్కార్ విజయం సాదించడం పై మొగుడంపల్లీ మండల కాంగ్రెస్ యువ నాయకులు కో ఆప్షన్ సభ్యులు అర్షద్ పటేల్ హర్షం వ్య క్తం చేస్తూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సు రేష్ షెట్కార్ తోనే సాధ్యం అని, 2009 లో మొదటిసారి ఎంపీ గా గెలిచినప్పుడు జహీరాబాద్ కేంద్రం మీదుగా బీదర్ టు సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ ప్రారంభించి విద్యార్థుల కు, వ్యాపారు లకు, వాణిజ్య దారులకు, రోజు వారీ ప్రయా ణాలు సాగించే వారికి సౌలభ్యం కోసం ట్రైన ప్రారంభించి మె రుగైన సౌకర్యాలు కల్పించారని, 2024 ఎన్నికల్లో గెలిచిన సురే ష్ షెట్కార్ కోహీర్ రైల్వే స్టేషన్లో మరిన్ని రైళ్లు ఆపే విధంగా చ ర్యలు తీసుకొని, జహీరాబాద్ కి మరిన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లు మంజూరుకు కృషి చేయాలని,ఎంపీగా సురేష్ షెట్కార్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సీనియర్ నాయకులు అర్షద్ పటేల కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

* మ్యాకల కనకయ్య ముదిరాజ్



మర్కూక్ జూన్ 07(ప్రజాజ్యోతి ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో పెద్ద బోయిని రాములు గత వారం రోజుల క్రితం యాక్సిడెంట్ కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ నారని ఎల్లం కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

# సరస్వతి ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: బ్రాహ్మణ సేవా సమాజం సంగారెడ్డి జిల్లా శాఖ ద్వారా చిన్నారులకు అందించే సరస్వతి ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణ నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షులు కిషన్రావు దేశ్పాండే పెద్ద శంకంపేట మండల శాఖ అధ్యక్షులు రామచంద్రాచార్యులు కోరారు ఈ నెల 9వ తేదీన సంగారెడ్డి లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న సరస్వతి ప్రసాద కార్యక్రమానికి బ్రాహ్మణ సేవా సమాజ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మీరు కోరారు శుక్రవారం పెద్ద శంకరంపేట లోని శివాలయంలో నియోజకవర్గస్థాయి బ్రాహ్మణ సమాజం సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండల శాఖ నూతన కార్యవర్గాన్ని బ్రాహ్మణ సమాజ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షునిగా కిషన్ రావు దేశ్పాండే ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరితో పాటు పెద్ద శంకర్పేట మండల బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఆచారి రామచంద్ర చారి ప్రధాన కార్యదర్శిగా రాము గౌరవ అధ్యక్షులుగా గుడి చంద్రశేఖర్ శర్మ, సలహాదారులుగా గుడి రామాచారి అభిలాష్ ఉపాధ్యక్షులుగా అనంతరాజశర్మ సీతారామారావు దేశ్పాండే సహాయ కార్యదర్శిగా గుడి సంతోష్ గిరిధర్ రావు కోశాధికారిగా రవికుమార్ పాటిల్ సంయుక్త కార్యదర్శిగా మహేష్ శర్మ క్రాంతి లాల్ సహకార్యలుగా డాక్టర్ పనిందర్ జగన్నాథరావు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ నారాయణఖేడ్ అధ్యక్షులు సతీష్ గారు, కంగ్టి మండల అధ్యక్షులు వెంకటరావు గారు, నియోజకవర్గ సభ్యులు బక్షి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



* డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఎస్.అభినవ్

జహీరాబాద్, జూన్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో మొగుడం పల్లి మండల గుడుపల్లిలో కరపత్రం విడుదల, సహకార బ్యాంకు పరిధిలోని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకువాలని జూన్ మాసంలో ఉచిత సేవలను అందిస్తున్నమని, 2 లక్షల వరకు భీమా తో పాటు,10 సంవతల లోపు బాల బాలికలకు మరియు సీనియర్ సిటిజెన్లకు డిపాజిట్లపై అద్భుతమైన అవకాశం వీరికి డిపాజిట్లపై 8.25% వడ్డీ లభిస్తుందని అవకాశాన్ని జహీరాబాద్ ప్రాంత ప్రజలు ఉపయోగించుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాచ్ పాన్ భరోసా ఎంతగానో ఉపయోగ పడుతుందని తొమ్మిది సంవత్సరాలకు రెట్టింపు తో అందిస్తామని, పిల్లల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ వయోవృద్ధులు లబ్ధి పొందాలని మరియు నూతనంగా బ్యాంక్ ఖాత తెరిచే వారికి రెండులక్షల రూపాయల ఉచిత బీమా సౌకర్యం ఉంటుందని బ్యాంక్ మేనేజర్ ఎస్.అభినవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ లు మరియు పి ఏ సి ఎస్ సిబ్బంది బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, వివిధ గ్రామాల ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం

* ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు



జహీరాబాద్, జూన్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) మొగుడంపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం బడిబాట కార్యక్రమం ర్యాలీ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రామ విధులలో ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ కూడలి వద్ద బడిబాట కార్యక్రమం ప్రతిజ్ఞ చేస్తూ. బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ..బడి ఈడు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని,ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యా అర్హతలు,మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, సౌకర్యవంతమైన తరగతి గదులు మంచి ఫర్నిచర్,డిజిటల్ క్లాసులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను అందించే అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఇలా అనేక సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని కాబట్టి విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సాంబ శివుడు ఉపాధ్యాయులు ప్రకాష్,మయూరి భూమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల బడిబాట

సిద్దిపేట, ముద్ర ప్రతినిధి : పట్టణంలోని 6 నెంబర్ ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం బడి బాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా సిద్దిపేటలోని వార్డు నెం. 20, 21లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ ల కోసం సిద్దిపేటలోని అన్ని ఉర్దూ మీడియం మదర్సాల అధికారులతో ఇంటింటికి సామూహిక అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించారు , ఇందులో పిల్లల అడ్మిషన్లు, విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనం గురించి వివరించారు. ప్రభుత్వ ప్రాథమిక అధ్యాపకులు మాట్లాడుతూ పిల్లల ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలని, తెలంగాణా అమలులో ఉన్న పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాసిర్ పురా ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు, ఫయాజ్ అహ్మద్, స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ సయ్యద్ వహీదుద్దీన్, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లింగం లాంగ్వేజ్ పండిట్ తెలుగు అర్షియా సిరాజ్ భాషా పండిట్ ఉర్దూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాంధీ నగర్ ఉర్దూ మీడియం అధ్యక్షులు శ్రీ సయ్యద్ నిజాముద్దీన్ ప్రభుత్వ ప్రాథమిక 2 పాఠశాల నెం. 2 నసీర్పురా మదర్సా అధ్యక్షుడు శ్రీ సయ్యద్ రషీదుల్లా హుస్సేన్ మహమ్మద్ అయూబ్ అహ్మద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల షేర్పురా మదర్సా అధ్యక్షురాలు శ్రీమతి సుగ్రా సుల్తానా సాజిద్ CRP శ్రీమతి భాగ్య లక్ష్మి CRP హుజా ఇతర మద్రాస్, చైర్పర్సన్ ఘౌసియా బేగం సాహిబాతో తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పల్లెన బడి బాట కార్యక్రమం

దోమ జూన్ 7 (ప్రజా జ్యోతి) : బడి బాట కార్యక్రమం మండల పరిధిలోని జెడ్పిహెచ్ ఎస్ కిష్టాపూర్ కాంప్లెక్స్ పరిధి లోని ప్రైమరీ స్కూల్ పెద్ద తండా, ప్రైమరీ స్కూల్ బ్రాహ్మణ్ పల్లి,ప్రైమరీ స్కూల్ పీర్లగుట్ట తండా,మల్లేపల్లి యూపి ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దోమ ఎంఈఓ హరిచందర్ మాట్లాడుతూ... మండలం లో ఉన్న అన్ని గ్రామాలలో ని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు,యూనిఫామ్స్ ఇవ్వడం తో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం వారానికి మూడు సార్లు గుడ్లు, రాగి జావా తో పాటు నాణ్యమైన విద్యను అందివ్వడం జరుగుతుంది.అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అన్ని పాఠశాలల్లో ఎలక్ట్రికల్ వర్క్, టాయిలెట్స్, మేజర్ మైనర్ రిపేర్స్ మంచి నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు.ఈ బడిబాట కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ ఎం లాల్య నాయక్ ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు ,చైర్మన్ లు అంగన్వాడీ టీచర్లు,మ్యాజిక్ బస్ టీచర్లు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటకు మూగ జీవులు మృతి..!

నందిగామ, జూన్ 07(ప్రజాజ్యోతి): నందిగామ మండల పరిధిలోని దేవుని మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం



కురిసిన వర్షానికి బోద్ద శంకరయ్య యాదవ్ కు చెందిన నాలుగు గొర్రెలు, నాలుగు మేకలు పిడుగుపాటుకు మృతు చెందాయి. శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అర్ధాంతరంగా నిలిచిన అభివృద్ధి పనులు ఇక నైనా ప్రారంభించండి


-మేకల మోహన్ యాదవ్

రోడ్లు, నాలాల పూడికతీత పై దృష్టి సారించరూ...!

మౌలాలి, జూన్ 7, (ప్రజాజ్యోతి): గత ఆరు నెలల క్రితం ఆర్భాటంగా శంకుస్థాపన చేసిన హనుమాన్ నగర్ ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు పనులు ఇంత వరకూ ప్రారంభం కాలేదని, ఇక నైనా ప్రజల ఇబ్బందుల



ను అర్థం చేసుకుని ఈ పనులు వెంటనే ప్రారం భించాలని న్యూ ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి కమిటీ అధ్యక్షుడు మేకల మోహన్ యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానికులతో తరలి జీహెచ్ ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి తరలి వెళ్లి, ఈఈ లక్ష్మణ్ ని కలిసి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భం గా మోహన్ యాదవ్ మాట్లాడుతూ...వర్షాలు బాగా పడక ముందే ఇకనైనా రోడ్డు పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కోరారు.అదే విధంగా వర్షా కాలంలో ఎగువ ప్రాంతాల నుంచి లోతట్టు ప్రాంతాలకు నాలాలు ద్వారా వచ్చే వరద, మురుగు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడు తుంటారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని హనుమాన్ నగర్, ఆర్టీసీ కాలనీ, సుధానగర్ కాలనీ నుంచి బండ చెరువు వరకు ఉన్న నాలాల పూడిక తీయించాలని అధికా రులను కోరారు. ఈ కార్య క్రమంలో హనుమాన్ నగ ర్ వెల్ఫేర్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, శ్రీలత రెడ్డి, భానుకృష్ణ, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు .




# ఈ నెల 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చర్యలు తీసుకోవాలి
- ఎలాంటి తప్పులు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు
- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 07(ప్రజా జ్యోతి): గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో





జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.... జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా , అతి జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలని, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. పరీక్ష సమయంలో ఏలాంటి తప్పులు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో పాటు టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ రాజేష్ ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

యాలాల్ జూన్ 7 ప్రజా జ్యోతి

తాండూరు మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. శుక్రవారం మండల పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతా రామచంద్రస్వామి



దేవాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిన ప్రాంతంగా పేరుపొందిన తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి రాష్ట్రంలోనే తాండూరులో ఒక గొప్ప స్థానంలో నిలిపిన ఘనత మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. తాండూరు కందిపప్పు కు జియో ట్యాగ్ తెచ్చిన ఘనత పైలెట్ కె దక్కిందన్నారు. గత ఎన్నికల్లో అతి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగిందన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఆరు నెలలు కావస్తున్న ఇంతవరకు రైతులకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్లలో ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ ను బలపరిచి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, హాజీపూర్ మాజీ



సర్పంచ్ శ్రీనివాస్, బిన్నులు మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మెట్లీ ఆశన్న, మంత్రి వెంకటయ్య, కృష్ణ, సీనియర్ నాయకులు గణేష్, శేఖర్ రెడ్డి, శరన్ భూపాల్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించాలి..!

- టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు, డాక్టర్ తనుగుల జితేందర్ రావు..

పరిగి, జూన్ 07 : (ప్రజా జ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యుల పిల్లలకు వారు చదివే ఆయా ప్రాంత ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని




టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో భాగంగా డాక్టర్ జితేందర్ రావు ఆదేశానుసారం శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా యావత్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సమస్యలపై పోరాటం సాగిస్తున్నారని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడం సమంజసమే అని అన్నారు. జిల్లాలోని ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో త్వరలోనే చర్చించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు స్పందించి జర్నలిస్టుల పిల్లల ఫీజుల విషయంలో సానుకూలంగా స్పందిస్తారనీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని కలిసిన వారిలో టీ.వై.జె.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి రాజశేఖర్, టీ.వై.జె.ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీ. వెంకటేష్, టీ.వై.జె.ఎఫ్ పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పట్లోళ్ల హరీష్ రెడ్డి,టీ,వై,జె,ఎఫ్ పటాన్చెరు మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే భవనం నిర్మించి ఇవ్వాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ జూన్ 7(ప్రజా జ్యోతి ) శ్రీభవని శ్రమశక్తి కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు బాలాజీ అధ్యక్షతన నిర్వహించగా ఏఐటీయూసీ ప్రకాశం జిల్లా నాయకులు బలకోటయ్య ఏఐటీయూసీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి స్వామి,శ్రీనివాస్,నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ లు పాల్గొని భవన నిర్మాణ సంఘం కొరకు ఉన్న ఖాళీస్థలంలో భవనం నిర్మించుకోవడానికి అందరు కలిసికట్టుగా పనిచేసి ఉద్యమించాలని అలాగైతేనే మన హక్కులను సాదించుకోగల్గుతామని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని పోరాటం చేసిందే ఏఐటీయూసీ నని ఏఐటీయూసీ ద్వారానే సాదించుకోగలిగమని నేడు అలాగే భవనం కోసం,కార్మికులందరికి ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లాంటి సౌకర్యం,ఇండ్లు లేని వారికి ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలం కొరకు రానున్న రోజుల్లో పోరాటం నిర్వహించుకోడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. లిఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షులు నాగప్ప,ఉపాధ్యక్షుడు సాయిలు జిల్లా నాయకత్వానికి అందించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం అధ్యక్షుడు రాములు,బాబు, భవన నిర్మాణ సంఘం నాయకులు రవి,సామెల్, మోహన్ రావు, యూసుఫ్,యాదగిరి, ఆశయ్య,నర్సింహ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సార్క్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జర్నలిజం శతాబ్ది వేడుకలు

నేపాల్ సమావేశంలో భారత ప్రతినిధిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ కెవి.రమణారావు

హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) : నేపాల్ లోని ఖాట్మండు, జ్వాలాఖేల్ లలిత్పూర్ ప్రాంతాలలో మాతృ భాషలో జర్నలిజం-




ఆధునిక భాషలో జర్నలిజం శతాబ్ది వేడుకలను సార్క్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి వివిధ దేశాలు నేపాల్, భారత్, భూటాన్ బంగ్లాదేశ్, పాకిస్తాన్, మాల్దీవ్స్ ప్రతినిధులను ఆహ్వానించిన నేపథ్యంలో భారత దేశ ప్రతినిధిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు కెవి.రమణారావు పాల్గొన్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అంటూ భారతదేశ ఓన్నత్యాన్ని, వివిధ మతాలు, కులాలు, ఉప కులాలు ఆచార వ్యవహారాలు, భిన్న సంస్కృతుల గురించి వివరిస్తూ భారతీయులం అంతా ఒక్కటే అని దేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ నేపాల్ అధ్యక్షురాలు, ఉప ప్రధాని, నగర మేయర్ సురేంద్ర శ్రేష్ఠ తనను ఘనంగా సన్మానించారని రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ అధ్యక్షురాలు మొదటి మహిళా అధ్యక్షురాలు బిద్యా దేవి భండారి, ఉప ప్రధాని నారాయణ్ కాజి, తిమి మేయర్ సురేంద్ర శ్రేష్ఠ సార్క్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రాజు లామా, అబ్దుల్ రెహమాన్, అనిరుధ్ సుధాన్షు, కిస్లీ, తెలుగు భాష పై మాట్లాడటానికి కె.వి.రమణారావు ఉర్దూ భాష విశిష్టతను తెలుపదానికి మహమ్మద్ యూసఫ్ ఖాద్రి, మహమ్మద్ నసీర్ ఖాద్రి, మహమ్మద్ అరిఫ్ లు విచ్చేసిన కార్యక్రమానికి బ్రిపేంద్ర లాల్ శ్రేష్ఠ అధ్యక్షత వహించగా కెకె.మనందర్, రాజేష్ భద్రచార్యలు స్వాగతం పలికారన్నారు.

సూరజ్బిర్ బజ్రచార్య, నారాయణ్ సుందర్ కిలంబు, పుష్కర్ భక్త మతెమా, సురేష్ కిరన్ మనందర్, కిరన్ శాక్య, రాజు శాక్య, మోహన్ దువాల్, ఈశ్వర్ జోషి, నరేష్ బిట్ శాక్య, బిజయ్ రత్న, అసోన్ బరే, ఉపేశ్ మహర్జన్ తదితర అతిధులు పాల్గొన్నట్లు తెలిపారు.

## చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో కరెంట్ షాక్ తగిలి రెండు ఆవులు మృతి

షాబాద్ ప్రజా జ్యోతి (07.06.2024) కరెంట్ వైర్ కు తాకి రెండు ఆవులు మృతి చెందిన ఘటన షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో చోటుచేసుకుంది.రైతు





పొట్టిగారి నర్సింలు చెప్పిన వివరాల ప్రకారం పొలం దగ్గర ఆవులు మేపుతున్న సమయంలో భారీ వర్షం రావటంతో ఆవులను ఇంటికి కొట్టుకొస్తున్న క్రమంలో మార్గమధ్యమంలో ఐడియా టవర్ దగ్గర కరెంట్ పోల్ కు ఉన్న వైర్ కు తగిలి రెండు ఆవులు కొట్టుకుంటున్న సమయంలో తాను ఆవులకున్న తాళ్లను కోసి వేస్తుండగా తనకు కూడా కొంచెం జిల్ జిల్ అని షాక్ తగిలిందని వివరించాడు.ఆవులకున్న తాళ్లు కోసేసిన తర్వాత చూస్తే ఆవులు చనిపోయాయని అన్నాడు తను పేదరైతునని ఆవుల పైనే జీవనం కొనసాగిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు కరెంట్ అధికారులు వెంటనే స్పందించి తనకు ఆర్థిక సాయం చేయాలని వాపోయాడు.

## ఫతేనగర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి) : ఫతేనగర్ డివిజన్ చివన్నారు కాలనీలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తొమ్మిది లక్షలతో వేయనున్న డ్రైనేజీ పనులను కానీ



వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆ తర్వాత కాలనీలో పాదయాత్ర నిర్వహించి, ఇంకేమన్నా సమస్యలు ఉన్నాయని స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అందరికంటే డ్రైనేజీ లైన్ పెండింగ్లో ఉందని వారు వివరించారు. వెంటనే అక్కడున్న అధికారులకు ఎక్కడెక్కడ పనులు పెండింగ్ ఉన్నాయో, ఎంత నిధులు కావాలో అంచనా వేయాలని ఆదేశించారు. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించుకొని పనులు పూర్తి చేస్తున్నాం అని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాల రిటర్నింగ్ వాళ్ పనుల కొరకు అంచనాలు రెడీ చేయడం జరిగిందని, అతి త్వరలో అవి కూడా మంజూరు చేసుకొని పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాము ముదిరాజ్, కుక్కల కీర్తి, వెంకటేష్ సుబ్బారాయుడు, విద్యాసాగర్, రామ్ నరసయ్య, శ్రీనివాస్, విజయ లక్ష్మి, కమల, రాజు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బడులు వద్దు.. సర్కార్ బడి ముద్దు

- ఆహ్లాదకరమైన వాతావరణంలో నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాల
- విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్చాలని కోరుతున్న
- ఎంపీటీసీ మండల రమేష్



**సుల్తానాబాద్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** బడి ఈడు పిల్లలను సర్కార్ బడుల్లో చేర్పించాలని ఎంపీటీసీ మండల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు ఈ సందర్భంగా ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో విద్యా భోధన అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వబడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుం దరికీ ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, నోట్బుక్స్, మధ్యాహ్నభోజనం విద్యార్థులకు ఉచితంగా దుస్తులు అందించడం జరుగుతుందని. డబ్బులు వృధాగా ఖర్చు చేయకుండా మంచి విద్యార్హత గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు అలాగే ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ స్థాయిలో ఎంతోమంది ప్రయోజకులయ్యారని తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి
# ప్రమాద బీమా చెక్కు అందజేసిన గాయత్రి బ్యాంక్

- బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్



**జమ్మికుంట, జూన్7(ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను శ్యామ్ సుందర్ ప్రమాదవశాస్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా జమ్మికుంట లోని ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లో గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద బీమా 1లక్ష రూపాయల చెక్కుని మృతుని భార్య గన్ను అరుణ కి ఇల్లందకుంట మండల వ్యవసాయ అధికారి రజిత సమక్షంలో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ అందజేశారు. అనంతరం వ్యవసాయ అధికారి రజిత మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకు సేవలతోపాటు, కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని, 24 గంటల ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల అవసరాలు తక్షణమే తీరుస్తుందని అభినందించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ వడ్డీకే బంగార ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా 5వేల రూపాయలతో రుణాలు అందిస్తున్నామని, రైతులకు వ్యవసాయ రుణాలు కూడా తక్కువ వడ్డీ రేటుకే అందిస్తున్నామని, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో 16 సెంటర్లలో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు,వినియోగదారుల సేవ కేంద్రం వద్ద తమ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని, గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ తో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు జిరాక్స్ లు బ్యాంకు లోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబడతాయని, వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధి కోరకు రుణాలు కూడా అందిస్తున్నామని ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంకు మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు..

# గ్రూప్ -1 పరీక్ష సామగ్రిని పటిష్టమైన భద్రత

- ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలకు పోలీసు బందోబస్తు
- ప్రశాంతంగా, సజావుగా సాగేలా అన్ని చర్యలు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్




**కరీంనగర్,జూన్7( ప్రజా జ్యోతి):** తెలంగాణలో నిర్వహించే గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష సామగ్రిని పటిష్టమైన భద్రత మధ్య భద్రపరచామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గ్రూప్-1 పరీక్షల నోడల్ ఆఫీసర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని స్ట్రాంగ్ రూమ్ కు గ్రూప్-1 పరీక్షకు సంబంధించిన సామగ్రిని తరలించారు. సామగ్రి భద్రపరచే ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్, ఆర్డీఓ కే మహేశ్వర్, అడిషనల్ డీసీపీ జే కుమార్ పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలు, ఇతర మెటీరియల్ అన్నింటిని సరి చూసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా, సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సామగ్రిని ఆదివారం ఉదయం ఆయా పరీక్ష కేంద్రాలకు పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ శ్రీలక్ష్మి, కొండగట్టు జెఎన్టియూ ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్లొమా అగ్రికల్చర్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల






**జమ్మికుంట, జూన్7( ప్రజా జ్యోతి ):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, ఆర్గానిక్ అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కొరకు అడ్మిషన్ నోటిఫికేషన్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామి రెడ్డి విడుదల చేశారు... ఈ కోర్సుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై, తెలంగాణ పాలీ సెట్ పరీక్ష వ్రాసి, ర్యాంక్ పొంది ఉండాలి. ఈ కోర్సుల్లో మొత్తం 800 సీట్లు ఉండగా, అందులో ప్రభుత్వ పాలిటెక్నిక్లలో 260 సీట్లు, ప్రైవేటు పాలిటెక్నిక్ లో 540 సీట్లు కలవు. ఇందులో 60 శాతం సీట్లు రూరల్ కోటాలో 40 శాతం సీట్లు నాన్ రూరల్ కోటాలో నింపబడతాయి.. రూరల్ కోటాలో సీటు పొందాలంటే విద్యార్థి ఒకటి నుండి పదవ తరగతి వరకు ఏవైనా నాలుగు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతంలో చదివినట్లుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతకం చేసిన స్టడీ సర్టిఫికెట్ అప్లోడ్ చేయాలి. రూరల్, నాన్ రూరల్ కోటాలోని సీట్లు రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రభుత్వ నియమాలను అనుసరించి ఉంటుందని,ఈ కోర్సులకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 26జూన్2024 అని రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామి రెడ్డి తెలిపారు..ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునే విధానము, పాలిటెక్నిక్ కలశాలల జాబితా, వివిధ కోర్సుల ఫీజులు, ఇతర సమగ్ర సమాచారము కొరకు యూనివర్సిటీ వెబ్సైట్ ను సందర్శించగలరు.

## సాహితీ ఫౌండేషన్
# ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ

- ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రాముల కుమార్ వెల్లడి

**జమ్మికుంట,జూన్7( ప్రజా జ్యోతి) :** జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గార్డియన్ పాఠశాల పున:ప్రారంభి స్తున్నామని ట్రస్ట్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో గార్డియన్ పాఠశాల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నడిచిన గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరోనా కాలంలో అనివార్య కారణాల వల్ల పాఠశాలను నిర్వహించలేక పోయామని,ఇప్పుడు సమాజంలో సేవ దృక్పథంతో ఆలోచన చేసి సాహితీ ఫౌండేషన్, గార్డియన్ పాఠశాలను దత్తత తీసుకొని ఈ విద్యా సంవత్సరం నుండి నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని తెలియజేశారు..జమ్మికుంట పరిసర ప్రాంత తల్లిదండ్రులు ఈ అవకాశంను వినియోగించుకొని మీ పిల్లలను చేర్పించే భాద్యత మీది, వారి భవిష్యత్తు ను తీర్చిదిద్దె భాద్యత మాది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో సాహితీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నేడు మృగశిర కార్తె.. చేపలకు పెరిగిన డిమాండ్

- చేపలు తింటే గుండె సమస్యలు దరిచేరవు
- ఎండల నుండి ఉపశమనం




**జమ్మికుంట, జూన్7(ప్రజా జ్యోతి):** నేటి నుంచి మృగశిర కార్తె ప్రారంభమైంది. కృత్తిక, రోహిణి కార్తె లలో ఎండలతో అల్లాడిపోయే జీవకోటికి మృగశిర కార్తె ప్రవేశం ద్వారా కాస్త ఉపశమనం కలుగుతుంది. వర్షారంభానికి సూచనగా భావించే ఈ కార్తెలోనే రుతుపవనాలు ప్రవేశిస్తాయి. మృగశిర కార్తె ఇవాల్టి నుంచి మొదలై 15 రోజుల పాటు ఉంటుంది. మృగశిర కార్తె తొలి రోజున చేపలు తినేందుకు చాలా మంది ఆసక్తి చూపుతుంటారు.మృగశిర కార్తె నాడు చేపలు తినడం ఆనవాయితీగ మన పూర్వీకుల కాలం నుంచే వస్తోంది.కార్తె తొలిరోజు చేపలు తింటే ఆరోగ్యం బాటుందని, వ్యాధులు దూరమవుతాయని ప్రజల నమ్మకం.ఈ రోజు చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు మంచిదని అంటున్నారు.అందుకే పల్లెల్లో ఏ చెరువుల వద్ద చూసిన సందడి కనిపించే దృశ్యాలు దర్శనమిస్తుంటాయి. చేపలు కొనేందుకు ప్రజలు మార్కెట్లకు చేరుకోవడంతో.. మార్కెట్లన్నీ రద్దీ కనిపిస్తాయి. రేట్లు కూడా అమాంతం పెరుగుతాయి.

- **మృగశిర కార్తెకు చేపలకు సంబంధం ఏమిటి?**

మృగశిర కార్తె ఆరంభంలో వచ్చే వాతావరణ మార్పుల కారణంగా శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వ్యాధులు సంక్రమించవచ్చు. ఇలాంటి వ్యాధుల నుంచి గట్టెక్కాలంటే చేపలు తినాల్సిందే.. దీని వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో చేపలను ఇంగువలో, చింత చిరుగులో పెట్టుకుని తింటారు. మృగశిరకార్తె రోజున ఏ ఇంట చూసినా చేపల పులుసే. చేపల కూర వంటకాలే కనిపిస్తుంటాయి.చేపల్లోని పోషకాలు గుండె జబ్బులని దూరం చేస్తాయి. వీటల్లో మనకు అవసరమయ్యే ఎన్నో మాంసకృత్తులు, అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి మేలు చేస్తా చేపల్లోని ఐరన్ కంటెంట్, కాల్షియం, విటమిన్ డి, హిమోగ్లా అనేక వ్యాధులను పారదోలుతాయి.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం

- మూడోసారి ప్రిలిమ్స్ పరీక్ష
- పరీక్షలకు పక్కాగా అన్ని ఏర్పాట్లు
- సజావుగా జరిగేలా బాధ్యత గా వ్యవహరించాలి
- పొరపాట్లు జరగకుండా ప్రత్యేక చర్యలు
- టీజీపీఎస్సీ నిబంధనలు పాటించాలి
- సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూయ్యాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్




**కరీంనగర్, జూన్7( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు అధికారులంతా పక్కాగా శనివారంలోగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గ్రూప్-1 నోడల్ ఆఫీసర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షకు సంబంధించి టీజీపీఎస్సీ రూపొందించిన నిబంధనలపై వారికి అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీజీపీఎస్సీ రూపొందించిన నిబంధనలపై అధికారులతో పాటు అభ్యర్థులకు అవగాహన ఉండాలని పేర్కొన్నారు. అధికారులు శనివారం వరకే ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వాటి పనితీరు,తాగునీరు,టాయిలెట్స్ ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీటింగ్ అరేంజ్మెంట్లు పక్కగా చేయాలని, అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. ఒక గదిలో 24, 48, 72 మంది ఉండేలా చూసుకోవాలని చెప్పారు కరీంనగర్ పట్టణంలో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 18,663 మంది అభ్యర్థులు పరీక్ష రాయన్నారని వివరించారు. అభ్యర్థులు మూడోసారి ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగవద్దని, అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయా సెంటర్ల వద్ద ఒకే గేటును మాత్రమే ప్రవేశానికి ఉంచాలని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెంటర్ కోడ్, సెంటర్ పేరు పెద్ద అక్షరాలతో ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఒకరోజు ముందే పరీక్ష కేంద్రం వద్దకు వెళ్లి పరిశీలించాలని చెప్పారు. ఈ నెల 9న ఆదివారం ఉదయం 9 గంటల వరకే అభ్యర్థులంతా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 9:30 గంటల నుంచి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు తీసుకుంటారని తెలిపారు.10 గంటలకు ఆయా పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని, ఆ తర్వాత వచ్చే అభ్యర్థులకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఉదయం 10:30 నుంచి 1:00 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో అరగంటకు ఒకసారి బెల్ మోగిస్తారని చెప్పారు. అభ్యర్థులందరికీ బెల్ వినిపించేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులంతా టీజీపీఎస్సీ రూపొందించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఆయా పరీక్ష జరిగే సమయంలో కేంద్రాలను తరచూ పర్యవేక్షించాలని సూచించారు. సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని, ఎవరైనా తీసుకెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులంతా కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే సందర్శించి సౌకర్యాలపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్డిఓ కే మహేశ్వర్, అడిషనల్ డీసీపీ జే కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ శ్రీలక్ష్మి, కొండగట్టు జెఎన్టియు ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోషక
## ఆహారాలను తప్పనిసరిగా అందించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 07 :** అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ప్రతిరోజు పోషకారాన్ని అందిస్తూ వారి యొక్క ఎదుగుదలకు కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కల్లాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాలలో ఆమె తనిఖీ చేశారు. అంగన్వాడిలోని చిన్నారులకు ప్రతిరోజు ప్రభుత్వ అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందిస్తూ, బరువు కొలతలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నటువంటి చిన్నారులను ఐదు సంవత్సరాలకు పైబడిన వారిని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని, వారికి ఉచితంగా విద్య సంబంధించిన సదుపాయాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**జమ్మికుంట, జూన్7( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలో అనుమతులు లేకుండా రైతులకు విత్తనాలు విక్రయిస్తున్న మేడ్చల్ జిల్లాకు చెందిన శాంభవి అగ్రి సీడ్స్ ప్రతినిధి రాచపల్లి లింగయ్య పై కేసు నమోదు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ శుక్రవారం తెలిపారు. మండలంలో అనుమతులు లేకుండా లింగయ్య పలువురు రైతులకు ఏలాంటి అనుమతులు లేకుండా 20 కిలోల విత్తనాల 141 బస్తాలను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా అందిన సమాచారం మేరకు అతనిపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ ఏడిఏ గుండా సునీత, ఏవో సిహెచ్ సునీల్ కుమార్ లు సైతం సంఘటన స్థలానికి వెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు.




# పాఠశాలలో అంగన్వాడి విద్యార్థుల చేరిక

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 07 :** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనురాధ సమక్షంలో చేర్పించినట్లు అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. శుక్రవారం ప్రైమరీ పాఠశాలలో ఐదు సంవత్సరాలు పైబడినటువంటి అంగన్వాడి విద్యార్థులను పాఠశాలలో ఇచ్చినట్లు అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత, రాజ్యలక్ష్మి, పద్మ లు తెలిపారు. గ్రామంలోని 5 అంగన్వాడీ కేంద్రాల్లోని ఐదు సంవత్సరాలు దాటిన ఆరుగురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.



## ప్రతి విద్యార్థి పాఠశాలకు వెళ్లే విధంగా చూడాలి

– ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి

– బడిబాట కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్, ఐకెపి సభ్యులకు అవగాహన కార్యక్రమం

పాల్వంచ, జూన్ 07, ప్రజాజ్యోతి :

ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తల్లిదండ్రులకు తెలియచేసి విద్యార్థులను స్కూల్ లో చేర్పించాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. శుక్రవారం పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో





బడిబాట కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్, ఐకెపి సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి స్కూల్లో మహిళా సంఘాల సభ్యులతో కమిటీలు వేసి ప్రతి విద్యార్థి స్కూలుకు వెళ్లే విధంగా చూడాలని, గ్రామం యొక్క ఎడ్యుకేషన్ లిస్ట్ తయారు చేసి ప్రతి పిల్లవాడు ఎక్కడెక్కడ చదువుతున్నాడు అనేది ఉపాధ్యాయుల దగ్గర ఉండాలని సూచించారు. స్కూలు ప్రారంభించే రోజుకు ముందే పిల్లలకు బట్టలు, పుస్తకాలు అందించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ..బడిబాట కార్యక్రమంలో భాగంగా 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రతి ఉపాధ్యాయుడు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో అవగాహన కల్పించి 100శాతం పిల్లలు బడిలో ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం డ్వాక్రా మహిళలు కుట్టిన స్కూల్ డ్రెస్ లను ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వివేక్, సిడిపిఓ రేవతి, ఎంపీవో బొగ్గ నారాయణ, నోడల్ అధికారి బి ప్రకాష్ రావు, ఏపిఎం రాంబాబు, ఏపీఓ రంగా, ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయాలి

టేకులపల్లి, జూన్ 7, ప్రజాజ్యోతి:

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి విద్యా చందన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని, తమ పిల్లలందరినీ ప్రైవేటు పాఠశాలకు పంపకుండా, ప్రభుత్వ పాఠశాలలో చదివించేలా విద్యార్థుల



తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించిన వ్యక్తులే ఉపాధ్యాయులుగా ఉన్నారన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చదివించడం వల్ల ఆర్థిక భారం తప్పుతుందని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. ఆయా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా చేపట్టిన మన వంతు పనులు పాఠశాల ప్రారంభానికి పూర్తయ్యేలా చూడాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులు కావాల్సిన అన్ని సౌకర్యాలు, మౌలిక వస్తువులను ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఏకరూప దుస్తులను ఈనెల 8వ తేదీ వరకు పాఠశాలకు అందజేయాలని స్థానిక ఎంపీఓ రవికుమార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా నోడల్ అధికారి సైదులు, టేకులపల్లి తహసీల్దార్ నాగ భవాని, ఎంపీడీవో అధికారి జి. రవీందర్, మండల సమాఖ్య ఎంపీఓ రవికుమార్, అధికారి జగన్, సీసీలు, వివోఏలు, మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో 32 గంటల నిర్విరామంగా 32 మంది గాయకుల చే సుదీర్ఘ గాన లహరి

ఖమ్మం కల్చరల్ జూన్ 7 ప్రజా జ్యోతి.

సాయిశ్రీ డెవలపర్స్ %డ% కన్స్ట్రక్షన్స్ వారి సౌజన్యంతో స్వర మధురిమ కల్చరల్ ఈవెంట్స్ – ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రం లో జూన్ 8 శనివారం ఉదయం 10 గం౹౹ల నుండి తెలుగు , హిందీ చలన



చిత్ర రంగ అగ్రశ్రేణి సినీ తారాగణం నటించిన సుమారు 400 పాటల మధుర గీతాలతో జీనియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023 లో జరిగిన 30 గంటల రికార్డ్ ను అధికమిస్తూ నూతనంగా 32 గంటల నిర్విరామంగా 32 మంది గాయకుల చే పాటల కార్యక్రమము సుదీర్ఘ గాన లహరి ని శ్రీమతి వంజా మాలతీ నాయుడు చే నిర్వహిస్తున్నామని అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ తెలిపారు . సభాకార్యక్రమం 09-06-2024 ఆదివారం రాత్రి గం॥ 8-00లకు ఉంటుందన్నారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం , భద్రాచలం , పాల్వంచ , కొత్తగూడెం , హైదరాబాద్ , వరంగల్ , విజయవాడ , నర్సాపూర్ , కరీంనగర్ , ఒంగోలు , కాకినాడ , గుంటూరు , ఏలూరు , కడప , కరీంనగర్ , చిత్తూరు , నెల్లూరు తదితర జిల్లాల నుండి గాయని గాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సీనియర్ గాయకులు వివి రెడ్డి అన్నారు .

## జూన్ 9న జరిగే గ్రూప్-1, ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి జూన్ 07 ప్రజా జ్యోతి

జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, సూచనలు చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరిక్షల నిర్వహణ చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 52 సెంటర్లు ఏర్పాటు చేయగా, 18403 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు ఆయన అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరిక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. అభ్యర్థుల హాల్ టికెట్స్ టిజిఎస్పిఎస్సి సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు పరిక్షా కేంద్రానికి ఉదయం 9.00 గంటలకే చేరుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని అధికారులని ఆదేశించారు. మహిళా అభ్యర్థులను తనిఖీలు చేయడానికి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్ష హాలులో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థికి అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి వెంట తెచ్చుకోవాలని తెలిపారు.



హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించుకొని, సొంత డిక్లరేషన్ రాసి ఇవ్వాలని, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్స్ , డిపార్ట్మెంట్ అధికారులకు కూడా సెల్ ఫోన్ లు అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులు షూస్, జ్యూవెల్లరి వేసుకొని రాకూడదని, ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్, సెల్ ఫోన్లకు, రికార్డింగ్ వస్తువులు, క్యాలిక్యులేటర్, వాచ్, రైటింగ్ ప్యాడ్ లకు అనుమతి లేదని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డా. డి. రాజకుమార్, జిల్లా అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్

జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లలో పరీక్షకు హాజరు కానున్న 8,871 మంది అభ్యర్థులు..

కొత్తగూడెం క్రైమ్, జూన్ 07, ప్రజాజ్యోతి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపి ఎస్ సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ




రోహిత్ రాజు ఐపిఎస్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లలో మొత్తం 8,871 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా భద్రతాపరంగా మరియు ఇతర శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ షాపులు తెరిచి ఉంచరాదని తెలియజేసారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రూప్-1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుంది. ఖచ్చితంగా 10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేయడం జరుగుతుంది. 10 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చిన ఎవ్వరినీ లోపలికి అనుమతించడం జరగదని తెలిపారు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ మీదున్న నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో,ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుంది. హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలిసి ఉంటుంది. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే,పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. పరీక్ష రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు.

పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్,వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎవ్వరినీ బయటకు పంపడం జరగదు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్,మాస్ కాపీయింగ్ చేసినట్లు తెలితే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే గారు మా సమస్య పరిష్కరించండి

లారీ టిప్పర్స్ డ్రైవర్స్ నూతన అగ్రిమెంట్ చేయించండి

14,16 టైరు టిప్పర్ల డ్రైవర్ల ఆవేదన

మణుగూరు, జూన్ 7, ప్రజాజ్యోతి

మణుగూరు ఏరియా సింగరేణి నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు టెండర్ ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న 14, 16 టైర్ల టిప్పర్స్ డ్రైవర్ల చేస్తున్నారు.

చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడపలేక ఇబ్బందులకు గురవుతున్నామని, తమ డ్యూటీ విషయాల్లో ఎన్ని సమస్యలు ఉన్నా



సమస్యను పరిష్కరించాలని కోరుతూ డ్రైవర్లు మూడు రోజులుగా చేస్తున్న సమ్మెకు సిఐటియు యూనియన్ మద్దతుగా నిలిచింది. అయితే సమ్మె చేస్తున్నప్పటికీ ఓనర్లు పట్టించుకోవడంలేదని ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవ చూపాలని శుక్రవారం సమ్మెలో పాల్గొన్న డ్రైవర్లు వేడుకుంటున్నారు. గతంలో చేసిన అగ్రిమెంట్ ప్రకారం డ్రైవర్ కు రోజుకు 1000 రూపాయల జీతం ట్రిప్పుకు 120 రూపాయల బేటా ఇచ్చేవారని, నూతన అగ్రిమెంట్ ప్రకారం 1200 జీతం 150 రూపాయల బేటా ఇవ్వాల్సిందిగా నిర్ణయించడం జరిగిందని, కానీ నూతన అగ్రిమెంట్ చేయకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం బయటకి చెప్పుకోలేక నిత్యం ప్రమాదాల నడుమ డ్యూటీ చేయాల్సి వస్తుందని డ్రైవర్లు వాపోతున్నారు. లారీ డ్రైవర్ అసోసియేషన్, ఓనర్స్ అసోసియేషన్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం తక్షణమే నూతన అగ్రిమెంట్ చేయాలని వేడుకుంటున్నారు. ఈ సమ్మెలో లారీడ్రైవర్స్ ప్రెసిడెంట్ సపాక శ్యామ్, కార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షులు నెట్టెం కోటేశ్వరరావు, మరో ఉపాధ్యక్షులు యామంకి సాంబయ్య, సహాయ కార్యదర్శి వెంకన్న, ట్రెజరర్ మచ్చ ముత్తయ్య, జి సతీష్, కొమ్ము రవి, శ్రీను, వేణు, వెంకటేశ్వర్లు, కాలవ ప్రసాద్, రాంబాబు, జగదీష్, నాగరాజు, సిద్దిపాక కళ్యాణ్, మరి కొంతమంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## జూన్ 9న నిర్వహించే గ్రూప్ 1 క్రిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి జూన్ 7 ప్రజా జ్యోతి.

జూన్ 9న (ఆదివారం) ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్



వెంట ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలని ఆయన సూచించారు. బయోమెట్రిక్ 9.30 గంటల నుండి ప్రారంభించబడునని, అభ్యర్థులు బయోమెట్రిక్ వేయకుండా పరీక్షా కేంద్రం వదిలి వెళ్లరాదని, అభ్యర్థులు చేతి వేళ్ళపై ఎలాంటి మెహంది, టాటూలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే ముందు తమ హాల్ టికెట్ పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా అతికించాలని, ఈ ఫోటో 3 నెలల లోపు దిగినదే అయి ఉండాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్ పై ఫోటో అతికించకపోతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని, ఈ నిబంధనను హాల్ టికెట్ లో పొందు పరిచినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఒకరోజు ముందుగా అభ్యర్థులు



సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి 10.00 వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని, ఉదయం 9.30 గంటల లోపే పరీక్షా కేంద్రం చేరుకోవాలని, ఉదయం 10.00 గంటల సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ తమ పరీక్షా కేంద్రం వెళ్లి, చూసుకోవాలన్నారు. జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలలో 18403 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు, చేతి గడియారాలు వెంట తీసుకొని రావద్దని, షూస్ ధరించి రావద్దని, పరీక్షా కేంద్రములోకి వెళ్ళిన అభ్యర్థి పరిక్షా సమయం ముగిసేంతవరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్ళుటకు అనుమతించబడరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజాతంత్ర శక్తుల బలోపేతం చేయుటమే సిపిఎం లక్ష్యం

సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి

పెనుబల్లి, జూన్ 07, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండల పరిధిలోని శుక్రవారం లంకపల్లి పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రస్తుత ఆర్థిక విధానాలపై రాజకీయ శిక్షణ తరగతులు బోధించారు. ఈ కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర





కమిటీ సభ్యులు మాచర్ల భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ ప్రజాతంత్ర శక్తులు బలపడేందుకు పార్టీ కార్యకర్తలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికులు రైతులు మధ్యతరగతి ప్రజలు లను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిజ భావజాలాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పెట్టుబడిదారులు భూస్వాములు విధానాన్ని ప్రజలను చైతన్యవంతులుగా ఆలోచింపజేసేందుకు కృషి చేయాలన్నారు. పెట్టుబడిదారులు కాంట్రాక్టర్లు లావాపేక్షతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గి ఆర్థికంగా దిగజారి పోతున్నారని, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మంద సైదులు అన్నారు. పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ వస్తువుల ఉత్పత్తి పెరిగిన పేదలు వ్యవసాయ కార్మికులు కొనుగోలు శక్తి పడిపోయి కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారన్నారు. గ్రామాల్లో మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఆర్థిక వనరులను ఆయా బూర్జువా పార్టీలు పెత్తందారి తనంతో కొందరి వ్యక్తులే కోట్లాది రూపాయలు అర్జిస్తున్నారన్నారు. పెట్టుబడిదారులకే కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు ఇస్తున్నారని దానివల్ల పెత్తందారులు ఆర్థికంగా బలపడి ప్రజాస్వామ్యంలో అనేక పదవులు పొంది మిలియనీర్లుగా మారుతున్నారని అని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పేదలు వ్యవసాయ కార్మికులు రైతులు కాయ కష్టం చేసిన ఆర్థికంగా ముందుకు పోలేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నచందంగా వారి ఆర్థిక పరిస్థితి ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న నిరుద్యోగులకు ఉపాధి లేక మెరుగైన విద్యా వైద్యం అందక అనేకమంది ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చలమల విట్టల్ రావు, గుడిమెట్ల బాబు, చలమాల నరసింహారావు, నల్లమల అరుణ ప్రతాప్, మిట్టపల్లి నాగమణి, కండ సత్యం, తడికమళ్ళ చిరంజీవి, కొప్పుల వెంకటేశ్వరరావు, మామిళ్ళ సోమయ్య, చిలక రామచంద్ర, నాగ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు మృగశిర కార్తె శుభాకాంక్షలు ఎంపీ నామ నాగేశ్వరరావు

- -రైతులు పాడిపంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలి
- -రైతుకు ఖరీఫ్ బాసట
- -అంతా సుఖ సంతోషాలతో జీవించాలి
- -ఘనంగా ఏరువాక చేయాలి
- -వ్యవసాయ పనులకు మార్గదర్శి మృగశిర

ఖమ్మం ప్రతినిధి జూన్ 07 ప్రజా జ్యోతి:

రుతు సంబంధ మైన మృగశిర కార్తె పండుగను పురస్కరించుకుని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఉభయ ఖమ్మం జిల్లా



ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి ఈ మృగశిర కార్తె లో వచ్చే నైరుతి రుతుపవనాలతో రైతులు ఘనంగా ఏరువాకను ప్రారంభించి,సమృద్ధిగా పంటలు పండించాలని నామ ఆకాంక్షించారు. తొలకరి జల్లులు పులకరింతతో పుడమి పులకించి, పాడి పంటలు వృద్ధి చెందాలని, ఈ ఖరీఫ్ లో రైతులకు రుతు పవనాలు బాసటగా నిలిచి, సిరుల పంట రాసులతో అంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన లక్ష్యాలు సిద్ధించాలన్నారు. మృగశిర కార్తె వచ్చిందంటే రైతులకు, సమస్త ప్రాణ కోటికి , సకల జనుల కు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారని, ఈ కాలంలో రుతుపవనాలు వేగంగా విస్తరించి, పొలాలు దుక్కి దున్ని పంటలు వేస్తారని పేర్కొన్నారు. తొలకరి వర్షాలకు పుడమి పలకరించి, పంటలు సమృద్ధిగా పండుతాయని ఆకాంక్షించారు.వ్యవసాయ పనులు ప్రారంభానికి సూచనగా జరుపుకునే పండుగ కావడం వల్ల రైతులు భక్తి శ్రద్ధలతో ప్రకృతిని ఆరాదిస్తారని చెప్పారు. అన్నదాతలకు, గ్రామీణ ప్రజానీకానికి నిత్య జీవనోపయోగిగా, వ్యవసాయ పనులకు మార్గదర్శిగా ఈ కార్తె ఉపయోగపడుతుందని అన్నారు. భూమంతా చల్లబడు తుందన్నారు.. వర్షాకాలంలో సోకే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నామ పేర్కొన్నారు.

# ప్రజావాణి పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డి తెలిపారు. గతంలో వలే మంగళ, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రభుత్వ దృష్టి తీసుకురావచ్చన్నారు. ప్రజావాణిలో వచ్చిన వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారాలు చూపాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు



జారీచేసింది. కాగా, ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ప్రతిరోజూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తాను కూడా ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తానని తెలిపారు. అయితే మొదటి రోజు మినహా ఆయన ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం గమనార్హం. అదేవిధంగా రోజూ నిర్వహిస్తామన్న కార్యక్రమాన్ని వారంలో రెండు రోజులకు కుదించారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగియడంతో పాలనా పరమైన అడ్డంకులు తొలగాయని, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నా రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నుంచి పునః ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కారణంగా సుమారు 3 నెలల సుదీర్ఘ విరామం తరువాత ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. అన్ని విభాగాలకు సంబందించి మొత్తం 373 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120 దరఖాస్తులు, విధ్యా శాఖకు సంబందించి 43, మున్సిపల్ శాఖకు సంబందించి 43, హోం శాఖకు సంబందించి 29, పౌరసరఫరాల శాఖకు సంబందించి 18, ఇతర శాఖలకు సంబందించి 120 దరఖాస్తులు అందినట్లు ప్రజావాణి అధికార వర్గాలు తెలిపాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.

# భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది

మొదటిపేజీ తరువాయి..

చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే నన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్ల స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసీఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు.

సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు.

జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణకు, తదుపరి ఎటువంటి డ్యామేజీ జరగకుండా పనులు చేపట్టామని ఈఎన్సీ తెలిపారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ వద్ద కొట్టుకుపోయిన ఇసుక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని , జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం జియో ఫిజికల్, జియో టెక్నికల్ జనరల్ పరీక్షలు నిర్వహించి కొట్టుకుపోయిన ఇసుకను అంచనా వేసి వాటిని పునరుద్ధరించి బ్యారేజ్ ఎటువంటి మరమ్మత్తుకు గురికాకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, మంత్రి ఆదేశాల మేరకు పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసి రాబోయే పది రోజుల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని ఈఎన్సీ అన్నారు. అనంతరం మీడియాతో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయినప్పటికి నిర్లక్ష్యం వహిస్తూ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 3 బ్యారేజీల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని, దేశంలోనే పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేసిన అత్యున్నత సంస్థ అయిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీలకు బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం రాబోయే వానా కాలంలో మూడు బ్యారేజీల సంరక్షణ కోసం పనులు చేపట్టామని, క్షేత్రస్థాయిలో బ్యారేజీలను పరిశీలించి ఆ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను పరిశీలించేందుకు తమ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ జడ్జ్ జస్టిస్ ఆధ్వర్యంలో వేసిన జ్యుడీషియల్ కమిషన్ సైతం ప్రాజెక్టును సందర్శిస్తుందని మంత్రి అన్నారు.



# మత్స్యసిరి...

మొదటిపేజీ తరువాయి..

శక్తి తగ్గుతుందనే భావన ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందు కుగానూ చేపలు తినడంతో రోగాలు దరిచేరవనే నమ్మకం. ము ఖ్యంగా దగ్గు, ఆస్త మా, గుండె తదితర జబ్బులు రాకుం డా అరికడుతుంది. చేపల్లో మంచి పోషకాలు, మాంసకృతులు ఉండి తేలికగా జీర్ణమవుతాయి.
కాల్షి యం, పాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్ చేపల్లో పుష్కలంగా లభిస్తాయి. మాంసాహారుల ఇండ్లలో మృగశిర రోజున చేపల పులుసు, చేపల వంటకాలు తప్పనిసరి.

ఈ కార్తె ప్రారంభంతో చేపల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తు తం మార్కెట్‌లో కిలో బొమ్మె చేపల ధర ఐదు వందల రూపాయల వరకు విక్రయిస్తుండగా, మృగశిర కార్తె రోజు ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# కార్పొరేట్ కళాశాల ఫీజుల దోపిడీని అరికట్టాలి

-కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి

- డి ఐ ఈ ఓ రవిబాబుపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిడి ఎస్ యు వినతి

- పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్

ఖమ్మం జూన్ 7 ప్రజా జ్యోతి.

ఖమ్మం జిల్లాలోని అనుమతిలేకుండా యదేచ్ఛగా నడిపిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల ఫీజుల దోపిడీని వెంటనే నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్, ప్రైవేటు కోచింగ్ సెంటర్ ల యాజమాన్యాలు ర్యాంక్ ల పేరుతో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నా పట్టించుకోకుండా ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు విచ్చలవిడిగా ఏర్పడడానికి కారకులైన ఇంటర్మీడియట్ విద్యశాఖ అధికారి రవిబాబుపై, అదేవిధంగా ఫీజుల దోపిడీ నియంత్రణకు కోచింగ్ సెంటర్లు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలు కోచింగ్ సెంటర్ల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని, ఈ కళాశాలలను ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు పట్టించుకోపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.



జిల్లాలో పర్మిషన్ లేని కొన్ని కాలేజీ, కోచింగ్ సెంటర్లు, ఇంటర్మీడియట్, ఐఐటీ నీట్, అకాడమీ కోచింగ్ ల పేరుతో ఆశచూపి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నో, ఈ టెక్నో, ఐఐటిల తోక పేర్లను తగిలించి బోర్డులను ఏర్పాటుచేసి యదేచ్ఛగా పర్మిషన్ లేకున్నా జిల్లాలో అడ్మిషన్లు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు కనుసన్నల్లోనే ఫీజుల దోపిడీ కూడా నడుస్తున్నాయని ఆరోపించారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించడం కోసం టెస్టులు పెడుతూ అడ్మిషన్లు బహిరంగంగా నమోదు చేస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు నమోదుచేసి విద్యాసంస్థలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ ల అమ్మకాలు మొదలుపెట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజుల వివరాలను బోర్డులో ఏర్పాటు చేసి బహిరంగపరచాలి, కానీ జిల్లాలో కొన్ని ప్రయివేటు విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారు. కాలేజీ ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, ల్యాబ్ ఫీజులు, దోబీ ఫీజులతో పాటు రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు దండుకుంటున్న కనీసం జిల్లా అధికారులు పట్టించుకోని దుస్థితి జిల్లా లో నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్ స్పందించి పర్మిషన్ లేకుండా ర్యాంకుల పేరుతో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై, అనర్హత కలిగిన కొన్ని ప్రైవేట్ జూనియర్ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిఎడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి. ఎస్.యూ జిల్లా నాయకులు కరుణ్, నరేందర్, పాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

## ప్రభుత్వ భూములు రక్షించాలని వినతి

## ప్రహరీ నిర్మాణంలో అవకతవకలు..?

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు అధ్యక్షతన శుక్రవారం మొదటి సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి నివేదికను సమర్పిస్తూ.. పాఠశాలలు ప్రారంభించే జూన్ 12 నాటికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. దీనికి సమావేశంలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఉమ్మడి మండల ఏఈలు సత్యం, రాజేంద్రప్రసాద్ లు నివేదికలు





సమర్పించారు. ఈ సందర్భంగా మర్పడ్గ ఎంపిటిసి పత్తి ఆంజనేయులు విద్యుత్ తీగల కింద చెట్లు పెంచకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంపీపీ అనసూయ కనక రాములు మొదటి సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. ప్రజలకు, అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పిల్లి శిరీష నాగరాజు, గురజాడ బాలాజీ, నందాల శ్రీనివాస్, హరిత, యాదగిరి, లక్ష్మి, మెడికల్ ఆఫీసర్లు శ్రీధర్, పర్వీన్, ఇన్చార్జ్ ఏపిఎం సరిత, వెటర్నరీ వైద్యాధికారి మౌనిక, వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దిలీప్ నాయక్ లతో పాటు వివిధ శాఖల అధికారులు మండల ఎంపిటిసిలు పాల్గొని గ్రామాలలోని సమస్యలను గురించి చర్చించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు వెంటవెంటనే గ్రామాలను సందర్శించాలని ఎంపీపీ తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు అవసరమయ్యే పనులు చేపట్టేందుకు అవసరమైతే జిల్లాస్థాయి అధికారులతో మాట్లాడి పనులు చేసేందుకు ముందుంటానని తెలిపారు.

### సమీకృత భవన ప్రహరీ నిర్మాణంలో అవకతవకలు

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ.. మండల సమీకృత భవన ప్రహరీ నిర్మాణంలో అవకతవకలు జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయాలని పంచాయతీరాజ్ ఏఈ తిరుపతిరెడ్డిని కోరారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములు అన్యాంక్రాతం జరగకుండా చూడాలని తహసిల్దార్ దిలిప్ నాయక్ ను కోరారు. మీడియా ప్రతినిధులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని విన్నవించారు. దీనికి తహసిల్దార్ దిలీప్ నాయక్ సానుకూలంగా స్పందించారు.

### ఎంపీఓ పై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట జిల్లా కొండపాక మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ్ , మర్పడగ ఎంపిటిసి పత్తి ఆంజనేయులు లు మాట్లాడుతూ మండల సమావేశాలలో ప్రతిసారి గైర్హాజరవుతున్న ఎంపీఓ వీరరాజుల పై చర్యలు తీసుకోవాలనీ ఎంపీపీ కి వినతి పత్రం అందజేశారు. ప్రతి సమావేశంలో హాజరు కాకపోగా ఎప్పుడు ఫోన్ చేసినా నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. సమావేశానికి హాజరైన ఎంపిటిసి లతో కలిసి ఎంపీపీ కి వినతి పత్రాన్ని సమావేశంలో అందజేశారు.

# కాంగ్రెస్ గూటికి చేరుకున్న విశాల్ పాటిల్

## వందకు చేరిన కాంగ్రెస్ సీట్ల సంఖ్య.. స్వాగతించిన మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ,జూన్7:

భారత్‌లో రాజకీయ సమీకరణాలు రోజురోజుకి మారుతున్నాయి. తాజాగా మహారాష్ట్రలో రెబల్ ఎంపి విశాల్ పాటిల్ తిరిగి తన సొంత పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. విశాల్ పాటిల్ మద్దతుతో లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపిల సంఖ్య 100కి చేరింది. వికాస్ పాటిల్ మద్దతును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. విశాల్ పాటిల్, విశ్వజిత్ కదమ్‌లు గురువారం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కలిశారని, పార్టీకి తాను మద్దతు ప్రకటిస్తున్నట్లు విశాల్ పాటిల్ తెలిపారని ఖర్గే వెల్లడించారు. మహారాష్ట్ర వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమిలో సీట్ల ఒప్పందంలో భాగంగా మహారాష్ట్రలోని సాంగ్లీ నియోజకవర్గం శివసేన యుబిటికి కేటాయించారు. దీంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వసంత్‌దాదా మనవడైన విశాల్ పాటిల్ కాంగ్రెస్‌పై తిరుగుబాటు ప్రకటించారు. సాంగ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్య అభ్యర్థిగా బరిలోకి దిగారు. బిజెపి అభ్యర్థి సంజరు కాకా పాటిల్‌పై విజయం సాధించారు. సీట్ల ఒప్పందానికి ముందే శివసేన వర్గానికి చెందిన ఉద్దవ్ థాకరే సాంగ్లీ నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పలుమార్లు ఉద్ధవ్ థాకరేను కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో విశాల్ పాటిల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో నేత పప్పుయాదవ్ కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలపనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు పప్పు యాదవ్ తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. అయితే సీటల ఒప్పందంలో భాగంగా పూర్ణియా సీటు ఆర్‌జెడికి కేటాయించారు. దీంతో పప్పు యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి : ఎంఎల్ హెచ్ పి చేగురి అనపూర్ణ

చౌటుప్పల్, జూన్ 7 ( ప్రజా జ్యోతి ):

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎం.ఎల్.హెచ్.పి చేగురి అనపూర్ణ అన్నారు. శుక్రవారం దేవలమ్మ నాగారం లో ఆమె గడప గడపకు తిరుగుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని పేర్కొన్నారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచొద్దన్నారు. కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎం.ఎల్.హెచ్.పి చేగురి అనపూర్ణ, ఆశ వర్కరు డాకొజీ శోభ పాల్గొన్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

## బెయిల్ మంజూరు చేసిన కర్నాటక కోర్టు

బెంగళూరు,జూన్7: 'పరువునష్టం కలిగించే' ప్రకటనలు వేయించినందుకు బిజెపి కర్నాటక శాఖ దాఖలు చేసిన కేసు సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెంగళూరులోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచురించిన ప్రకటనల్లో రాష్ట్రంలోని అప్పటి బిజెపి ప్రభుత్వం తన 2019– 2023 పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పరువునష్టం కేసు సందర్భంగా కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ నెల 1న కోర్టుకు హాజరైనప్పుడు వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 7న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని రాహుల్ గాంధీని న్యాయమూర్తి కెఎన్ శివకుమార్ ఆ రోజు ఆదేశించారు. గత రెండు విచారణలకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరినందుకు రాహుల్ గాంధీ శుక్రవారం క్షమాపణ తెలియజేశారు. కోర్టు ఆయన క్షమాపణను అంగీకరించి రూ. 75 లక్షల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీతో పాటు సిద్ధరామయ్య, శివకుమార్ కూడా కోర్టుకు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్నాటకలోని అన్ని ప్రధాన స్రవంతి దినపత్రికల్లో నిరుడు మే 5న నిందితులు 'అవినీతి రేటు కార్డు', '40 శాతం కమిషన్ సర్కార్' శీర్షిక కింద జారీ చేసిన ప్రకటనల్లో తప్పుడు, నిర్లక్షపూరిత ఆరోపణలు చేశారని నిరుడు జూన్‌లో దాఖలు చేసిన ఫిర్యాదులో బిజెపి ఆరోపించింది. కెపిసిసి అధ్యక్ష హోదాలో శివకుమార్, శాసనసభలో అప్పటి ప్రతిపక్ష నాయకుని హోదాలో సిద్దరామయ్య ద్వారా కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) ఆ ప్రకటనలు జారీ చేసిందని బిజెపి తన ఫిర్యాదులో ఆరోపించింది. రాహుల్ గాంధీ ఆ 'పరువునష్టం కలిగించే ప్రకటన'ను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో పొందుపరిచారని బిజెపి పేర్కొన్నది. రాహుల్ గాంధీ స్వయంగా కోర్టు ముందు హాజరైన తరువాత బిజెపి 'ఎక్స్' పోస్ట్‌లో వ్యాఖ్యానిస్తూ, 'నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాహుల్ గాంధీ ! నమ్మ బెంగళూరుకు మీకు స్వాగతం. కర్నాటకలోని మా నేతలపై మీరు ఉపయోగించిన, ఇప్పటి వరకు మీరు రుజువు చేయలేకపోయిన తప్పుదారి పట్టించే, పరువునష్టం పూర్వక ప్రకటనలకు సంబంధించి భారతీయ చట్టాల పరిణామాలను అనుభవించేందుకు మీకు స్వాగతం పలుకుతున్నాం' అని పేర్కొన్నది.



# ఎన్‌డిఎల భేటీలో జయంత్‌కు అవమానం

## వేదికపై సీటు లేకుండా చేశారని కాంగ్రెస్,ఎస్పీ విమర్శలు

## తమకు ఎలాంటి ఆక్షేపణ లేదని తిప్పికొట్టిన ఆర్ఎల్‌డి

లక్నో,జూన్7: ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్ చౌదరిని బీజేపీ అవమానంచిందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ ఆరోపించాయి. ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో వేదికపై కాకుండా ఎంపీల పక్కన ఆయనను కూర్చొపెట్టారని విమర్శించాయి. అయితే ఈ వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ..తమకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆర్ఎల్డీ బదులిచ్చింది. శుక్రవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని మోదీతోపాటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీ(యూ) అధినేత నితీష్ కుమార్, ఎల్‌జేపీ(ఆర్) అధినేత చిరాగ్ పాశ్వాన్ వంటి ఎన్డీయే భాగస్వామ్య పార్టీల నేతలు వేదికపై ఆశీనులయ్యారు. కాగా, ఆర్ఎల్డీ చీఫ్ జయంత్ చౌదరి ఎంపీల పక్కన బెంచీపై కూర్చొన్న ఫొటోను ఎస్పీ పోస్ట్ చేసింది.

'గొప్ప రైతు నాయకుడు చౌదరి సాహెబ్ మనవడు అయిన నాయకుడ్ని (జయంత్ చౌదరి) వేదికపై కూర్చోబెట్టకపోవడం అవమానకరం. రైతులను ఉగ్రవాదులు, ద్రోహులు అని పిలుస్తున్న పార్టీ బీజేపీ. రైతుల గౌరవం, తన ఆత్మగౌరవం గురించి జయంత్ చౌదరి ఆందోళన చెందితే ఈ అవమానాన్ని సహించకూడదు' అని ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్ ట్వీట్ చేశారు. తమ పార్టీలో చాలా గౌరవం ఉన్న జయంత్ చౌదరి ఇండియా బ్లాక్‌కు తిరిగి రావాలని ఆయన ఆహ్వానించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ కూడా బీజేపీపై మండిపడ్డారు. మిత్రపక్షాలను బీజేపీ అవమానిస్తుంది, అగౌరవపరుస్తుంది అని ఆరోపించారు. బీజేపీలోకి ఎవరు వెళ్లినా వారి పరిస్థితి ఇదేనని విమర్శించారు. కాగా, ఎస్పీ, కాంగ్రెస్ విమర్శలపై ఆర్ఎల్‌డీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ స్పందించారు. వేదికపై కూర్చున్నా, కింద కూర్చొన్నా పెద్ద విషయం కాదని అన్నారు. భారత కూటమి తమకు ఎప్పుడు గౌరవం ఇచ్చింది? అని ప్రశ్నించారు. 'విశాల దృక్పథంతో రాజకీయాలు చేయాలి. చిన్న చిన్న విషయాల గురించి ఆలోచించకూడదు. ఎన్డీయేలో ఆర్ఎల్డీ ప్రధాన భాగస్వామ్య పార్టీ. దానితోనే ఉంటుంది' అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రెండు లోక్‌సభ సీట్లను ఆర్ఎల్డీ గెలుచుకుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967